ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 9 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 306 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మూసీ పునర్జీవంపై పార్లమెంట్‌లో ప్రస్తావన..



# బీజేపీ క్లీన్‌స్వీప్

## 48 స్థానాలతో విజయకేతనం


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**
హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది. 70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది.





# పల్లె పోరుకు సిద్ధం!

- పంచాయతీ ఎన్నికలకు అధికార యంత్రాంగం సన్నద్ధం
- ఎన్నికలెప్పుడొచ్చినా సజావుగా నిర్వహించేలా కసరత్తు
- బ్యాలెట్ బాక్సులు, పత్రాలు సమకూర్చేపనిలో నిమగ్నం
- పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది ఎంపిక, శిక్షణపై దృష్టి
- జిల్లాలకు చేరిన ఎన్నికల గుర్తులు




## కొత్త ఫ్లైఓవర్ నిర్మాణాలపై

# సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చేపడుతున్న పలు ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా నగరంలోని మీర్ ఆలం చెరువుపై నిర్మించే బ్రిడ్జిని అత్యంత ప్రముఖ ప్రాంతంగా తీర్చిదిద్దాలని, చిన్నపిల్లలను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జి చుట్టుపక్కల ప్రాంతాలను ఆకర్షణీయంగా మార్చాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మీర్ ఆలం చెరువుపై 2.4 కిలోమీటర్ల పొడవైన బ్రిడ్జి నిర్మాణం కోసం మూడు ప్రతిపాదనలను అధికారులు వివరించగా, ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. 90 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేయడంతో పాటు 30 నెలల్లోగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలన్నారు.



## ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014పై కేంద్రమంత్రితో

# చర్చించిన డిప్యూటీ సీఎం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**
కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది.

## ఆప్‌ను చీపురుతో

# ఊడ్చేశాం

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



# ఢిల్లీ సచివాలయానికి తాళం..

## ఫైళ్లు, రికార్డులు భద్రపరచాలని ఆదేశం..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**
దాదాపు 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠం కమల దళం చేతికి చిక్కింది. వరుసగా రెండు సార్లు అధికారం అనుభవించిన ఆమ్ ఆద్మీ పార్టీ పరాజయం దిశగా సాగుతోంది. ఆప్ అధినేత అయిన అరవింద్ కేజ్రీవాల్ కూడా తన నియోజకవర్గంలో ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సచివాలయ ఉద్యోగులకు లెఫ్టినెంట్ గవర్నర్ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. దీంతో ఢిల్లీ సెక్రటేరియట్‌ను సీజ్ చేశారు. సచివాలయం నుంచి ఏ ఒక్క ఫైల్, రికార్డు, హార్డ్ డ్రైవ్ బయటకు






## బీసీ సంఘాలతో మంత్రి పొన్నం భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో వ్యక్తమైన సందేహాల నివృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా శనివారం రాష్ట్ర సచివాలయంలో బీసీ సంఘాలు, బీసీ మేధావులతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు.

## ఢిల్లీలో దోచుకున్న సంపదను

# తిరిగి రప్పిస్తా..

ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు..



# బీజేపీ క్లీన్‌స్వీప్

2025లో టార్గెట్ ఫిక్స్ చేసుకుని మరీ మోదీ, అమిత్‌షా టీమ్ అనుకున్న లక్ష్యం సాధించింది. ఢిల్లీ ఎన్నికలకు ముందే బడ్జెట్‌ను (ఫిబ్రవరి 1)న బడ్జెట్ ప్రవేశపెట్టడం, మధ్యతరగతి వర్గానికి ఊరట కలిగించడం సహా అందుబాటులో ఉన్న అవకాశాలన్నింటినీ బీజేపీ ఉపయోగించుకుంది. దేశంలోనే కేజ్రీవాల్ అంత అవినీతిపరుడు, అబద్ధాలకోరును చూడలేదంటూ లిక్కర్ స్కామ్, శీష్ మహల్ వివాదాన్ని సమర్థవంతంగా ప్రచారం చేసింది. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటికీ ఢిల్లీలో అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని భరోసా ఇచ్చింది. యమునా జలాల్లో బీజేపీ విషం కలిగిందంటూ కేజ్రీవాల్ చివరి నిమిషంలో చేసిన ఆరోపణలను సైతం అంతే ధీటుగా తిప్పికొట్టింది. అవినీతికి చరమగీతం పాడతామని, అభివృద్ధికి పట్టం కడతామని ప్రజలను భరోసా ఇవ్వగలిగింది. బీజేపీ 'వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పత్ర' మేనిఫెస్టో మంత్రం ఢిల్లీ ఓటర్లపై పనిచేయగా, అవినీతి మరకలు, కుంభకోణాలు ఆప్ పార్టీ పాలిట శాపంగా మారాయి. ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్టుగానే భారతీయ జనతా పార్టీకి ఢిల్లీ ప్రజలు పట్టంకట్టారు.

టాప్-3 ఔట్

అసెంబ్లీ ఎన్నికల్లో వెలివడిన ఫలితాలు ఆప్‌ను ఘోరంగా దెబ్బతీశాయి. టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి చవిచూశారు. కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఓడిపోయారు. మనీష్ సిసోడియా జంగ్‌పురలో బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో 600 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. షాకుర్ బస్తీలో బీజేపీ అభ్యర్థి కర్నాల్ సింగ్ చేతిలో 19,000 కు పైగా ఓట్ల తేడాతో సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ సీఎం అతిషి మాత్రం తన సమీప బీజేపీ అభ్యర్థి రమష్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

అభివృద్ధి గెలిచింది.. ప్రధాని మోదీ

బీజేపీ గెలుపుపై ప్రధాన మంత్రి నరేంద్రం మోదీ ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల శక్తి అత్యున్నతమని, అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని అభివర్ణించారు. చారిత్రక విజయం అందించిన సోదరసోదరీమణులందరికీ అభినందనలు తెలిపారు. పార్టీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఢిల్లీ అభివృద్ధి, జీవన ప్రమాణాల పెరుగుదలకు కట్టుబడి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. రేయింబవళ్లు గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలను చూసి గర్విస్తున్నానని ట్వీట్ చేశారు.

ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం: కేజ్రీవాల్

ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఎన్నికల్లో ఓటమి తర్వాత అరవింద్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. గెలిచిన బీజేపీకి అభినందనలు తెలిపారు. పదేళ్ల పాటు ఢిల్లీ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడ్డామని, ఇక ప్రతిపక్షంగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చెప్పారు. ఎన్నికల్లో పోరాడిన ఆప్ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆప్‌ను చీపురుతో ఊడ్చేశాం

కరీంనగర్: ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని విమర్శించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇవాళ(శనివారం) కరీంనగర్‌లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు.

ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

# పల్లె పోరుకు సిద్ధం!

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):** పల్లె పోరుకు అధికార యంత్రాం గం సిద్ధమవుతోంది. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు చేస్తోంది. నోటిఫికేషన్ ఎప్పుడొచ్చినా ఎన్నికల ప్రక్రియను సజావుగా చేపట్టడానికి సమాయత్తమవుతోంది. సిబ్బం ది ఎంపిక, వారికి శిక్షణ, పోలింగ్ కేంద్రాల గుర్తిం పు, ఎన్నికల గుర్తులు తదితర అంశాలపై అధికారులు కొద్దిరోజులుగా కసరత్తు చేస్తున్నారు. ఇందు లో భాగంగా వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిర్వహించాల్సిన విధులను కేటాయించారు. తెలంగాణ లో గ్రామాల సంఖ్య పెరగడంతో బ్యాలెట్ బాక్సుల అవసరం మరింత ఏర్పడింది. అందుకే పక్క రాష్ట్రాల నుంచి బాక్సులు తెప్పిస్తున్నారు. అలాగే, గ్రామాలు, వార్డుల వారీగా కావాల్సిన బ్యాలెట్ పత్రాల అవసరాన్ని అంచనా వేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల ఎంపిక ఇప్పటికే పూర్తయ్యింది. ఇక, ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఉపాధ్యాయులతోపాటు ఇతర శాఖల ఉద్యోగులను గుర్తించారు. పలుచోట్ల సిబ్బందికి శిక్షణ కొనసాగుతోంది. ఇక, ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులకు కేటాయించే గుర్తులు కూడా సిద్ధమైనట్టు సమాచారం.

పంచాయతీ గుర్తులివే..

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గుర్తులపై తుది కసరత్తు పూర్తయ్యింది. సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తులను ఆమోదించినట్లుగా తెలుస్తోంది. దాదాపు ఇవే గుర్తులు ఖరారయ్యే అవకాశం ఉంది.

సర్పంచ్ గుర్తులు:

ఉంగరం, కత్తెర, బ్యాటు, ఫుట్‌బాల్, లేడీ పర్సు, టీవీ రిమోట్, టూత్ పేస్టు, స్పానర్(పానా), చెత్త డబ్బా, బ్లాక్ బోర్డు, బెండకాయలు, కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్ హ్యాండిల్, టీ జల్లెడ, చేతికర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, క్రికెట్ బ్యాటర్, పడవ, బిస్కెట్, పిల్లనగ్రోవి, చైను, చెప్పులు, బెలూన్, క్రికెట్ వికెట్లు

వార్డు సభ్యుల గుర్తులు

గౌను, గ్యాస్‌స్టవ్, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, విజిల్, కుండ, డిష్ యాంటీనా, గరాటా, మూకుడు, ఐస్‌క్రీం, గాజుగ్లాసు, పోస్టు డబ్బా, ఎన్వలప్ కవర్, హాకీ స్టిక్ మరియు బంతి, నెక్ టై, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్ స్తంభం, కెటిల్.

రిజర్వేషన్లపై ఉత్కంఠ..

రాష్ట్రంలోని పల్లెల్లో ప్రస్తుతం ఎన్నికల రిజర్వేషన్లే హాట్‌టాపిక్‌గా మారాయి. సామాజిక వర్గాల వారీగా ఆశావహులు పోటీకి సిద్ధమయ్యారు. పం చాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అనుకూలించకుం టే స్థానిక ఎన్నికల వైపు గురిపెడుతున్నారు. పం చాయతీ ఎన్నికల్లో సగం దాకా మహిళా రిజర్వేషన్లు ఉండడంపైనా తర్జనభర్జన పడుతున్నారు. అయితే, రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ఎన్నికల నిబంధనల ప్రకారం ఆయా గ్రా మాల్లో సామాజికవర్గాల జనాభాశాతం, మహిళల సంఖ్యతోపాటు గతంలో వరుసగా మూడుసార్లు వచ్చిన రిజర్వేషన్లను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్లుగా తెలిసింది. గతసారి వచ్చిన రిజర్వేషన్ ఈసారి మారవచ్చని అంటున్నారు. తమ గ్రామానికి ఫలానా రిజర్వేషన్‌ను కేటాయించాలని అధికారులకు వినతిపత్రాలు కూడా అందజేస్తున్నారు.

మొత్తంగా ఎన్నికల కోడ్ వెలువడకముందే రిజర్వేషన్ల అంశం పల్లెల్లో ఉత్కంఠ రేపుతోంది. ఇక పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం రాష్ట్రవ్యాప్తంగా 12,848 గ్రామ పంచాయతీలను గుర్తించింది. వీటన్నింటికి ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన నివేదిక వివరాలను 'ఆంధ్రజ్యోతి' సంపాదించింది. దాని ప్రకారం మొత్తం 12,848 గ్రామ పంచాయతీల్లో 5,817 ఎంపీటీసీ స్థానాలుండగా, 570 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 868 గ్రామ పంచాయతీలు ఉండగా అక్కడ 352 ఎంపీటీసీ స్థానాలు, 33 జడ్పీటీసీ స్థానాలున్నాయి. ఇక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అత్యల్పంగా 34 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ జిల్లాలో 19 ఎంపీటీసీ, 3 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలకు జరగనున్నాయి.

ఎన్నికల సంఘం ప్రకటన ప్రకారం

రాష్ట్రంలోని పంచాయతీల వివరాలు

| జిల్లా | గ్రామపంచాయతీలు | ఎంపీటీసీలు | జడ్పీటీసీలు |
|---|---|---|---|
| ఆదిలాబాద్ | 473 | 166 | 20 |
| భద్రాద్రి కొత్తగూడెం | 478 | 236 | 22 |
| హన్మకొండ | 210 | 129 | 12 |
| జగిత్యాల | 385 | 216 | 20 |
| జనగాం | 280 | 134 | 12 |
| భూపాలపల్లి | 248 | 109 | 12 |
| జోగులాంబ గద్వాల | 255 | 142 | 13 |
| కామారెడ్డి | 536 | 237 | 25 |
| కరీంనగర్ | 318 | 170 | 15 |
| ఖమ్మం | 579 | 288 | 20 |
| అసిఫాబాద్ | 335 | 127 | 15 |
| మహబూబాబాద్ | 482 | 193 | 18 |
| మహబూబ్‌నగర్ | 423 | 175 | 16 |
| మంచిర్యాల | 306 | 129 | 16 |
| మెదక్ | 492 | 190 | 21 |
| మేడ్చల్ మల్కాజిగిరి | 34 | 19 | 3 |
| ములుగు | 174 | 87 | 10 |
| నాగర్‌కర్నూల్ | 460 | 214 | 20 |
| నల్లగొండ | 868 | 352 | 33 |
| నారాయణపేట | 276 | 136 | 13 |
| నిర్మల్ | 400 | 157 | 18 |
| నిజామాబాద్ | 545 | 307 | 31 |
| పెద్దపల్లి | 266 | 140 | 13 |
| రాజన్న సిరిసిల్ల | 260 | 123 | 12 |
| రంగారెడ్డి | 531 | 232 | 21 |
| సంగారెడ్డి | 633 | 276 | 27 |
| సిద్దిపేట | 508 | 230 | 26 |
| సూర్యాపేట | 486 | 235 | 23 |
| వికారాబాద్ | 594 | 227 | 20 |
| వనపర్తి | 268 | 133 | 15 |
| వరంగల్ | 317 | 130 | 11 |
| యాదాద్రి భువనగిరి | 428 | 178 | 17 |

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ తెలంగాణ వరకు వచ్చింది

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది.. 27 ఏళ్ల తర్వాత తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకుంది. 70 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 48 సీట్లలో ముందంజలో ఉండగా.. ఆప్ 22 స్థానాల్లో ముందంజలో ఉంది.. కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేదు.. దీంతో కాషాయ పార్టీ సంబరాలు అంబరాన్నంటాయి.. ఢిల్లీలో ఫలితాలు, బీజేపీ ఘన విజయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. లిక్కర్ స్కామ్‌కు పాల్పడిన వారిని ప్రజలు ఓడించారన్నారు. తెలంగాణ ప్రజల తరపున ఢిల్లీ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ అక్కడికే పరిమితం కాలేదన్నారు. ఈ స్కామ్ తెలంగాణ వరకు వచ్చిందంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు ప్రజలు ఉన్న నియోజకవర్గాలన్నింటిలో బీజేపీ ఘన విజయం సాధించిందని.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడుతుందని.. ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని కిషన్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీలో బీజేపీ విజయంపై ప్రధాని మోదీ, జేపీ నడ్డాకు కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

వీడియో చూడండి..

మోదీ నాయకత్వంలో పార్లమెంటు ఎన్నికల్లో గెలుస్తున్నాం.. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచామని కిషన్‌రెడ్డి వివరించారు. రాజకుమారుడిగా శీష్ మహల్‌లో ఉన్న కేజ్రీవాల్‌ను.. ప్రజలు ఇంటికి సాగనంపారన్నారు. తెలంగాణ ప్రజల తరపున ఢిల్లీ ప్రజలకు అభినందనలు.. అంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



## ఢిల్లీ సచివాలయానికి తాళం..

వెళ్లకూడదని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు.పదేళ్లుగా ఢిల్లీలో అధికారం చెలాయించిన ఆప్‌పై బీజేపీ కొన్నేళ్లుగా అవినీతి ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే అసెంబ్లీలో కాగ్ నివేదికలు ప్రవేశపెడతామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలను జారీ చేశారు. గత ప్రభుత్వానికి సంబంధించి ఒక్క ఫైల్ కూడా బయటకు వెళ్లకూడదని పేర్కొన్నారు. గతంలో పలు రాష్ట్రాల్లో అధికారం చేతులు మారినపుడు ఫైళ్లు చోరీకి గురవుతూ ఉంటాయి. ఢిల్లీలో అలా జరగకూడదని బీజేపీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఈ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ నోటీస్ జారీ చేశారు.

ఎటువంటి ఫైల్స్, డాకుమెంట్స్, కంప్యూటర్ హార్డ్ వేర్ లాంటివి ఢిల్లీ సెక్రటేరియట్ కాంప్లెక్స్ నుంచి బయటికి తీసుకెళ్లడానికి అనుమతి లేదు. ఒకవేళ అత్యవసరమైతే జెనెరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ నుంచి అనుమతి తీసుకోవడం తప్పనిసరి. ఈ విషయంలో సెక్రటేరియట్‌కు చెందిన అన్ని విభాగాల అధిపతులు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం%--% అంటూ ఢిల్లీ గవర్నర్ కార్యాలయం నుంచి నోటీసు జారీ అయింది.

## ఢిల్లీలో దోచుకున్న సంపదను తిరిగి రప్పిస్తా..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అపూర్వ విజయం సాధించింది.. దీంతో కాషాయపార్టీ నేతల సంబరాలు అంబరాన్నంటాయి.. ఢిల్లీతోపాటు.. అన్ని రాష్ట్రాల్లో బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు. దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత.. హస్తిన అధికారం చేజిక్కించుకున్న ఆ పార్టీ%ొ% భారీగా సీట్లను కైవసం చేసుకుంది. 70సీట్లు ఉన్న ఢిల్లీలో బీజేపీ 48, ఆప్ 22 సీట్ల ఆధిక్యంలో ఉన్నాయి.. అయితే.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం అనంతరం ఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి.. విజయోత్సవ వేడుకల్లో ప్రధాని మోదీ, అమిత్ షా, నడ్డా తదితర అగ్రనేతలు హాజరయ్యారు.. ప్రధాని మోదీని కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు..

ఈ సందర్భంగా ప్రధాని మోదీ బీజేపీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. ఢిల్లీ ప్రజలకు ఆప్ నుంచి విముక్తి లభించిందని పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజలు తమను గుండెల్లో పెట్టుకుని మరి ఆశీర్వదించారని పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజల్లో ఇవాళ ఉత్సాహం కనిపిస్తుందని తెలిపారు.

## కొత్త ఫ్లైఓవర్ నిర్మాణాలపై సీఎం రేవంత్ సమీక్ష

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్తగా నిర్మించ తలపెట్టిన ఫ్లైఓవర్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ అంశాలపై రెండు రోజుల్లో సమగ్ర సమాచారంతో మరోసారి సమీక్షకు రావాలని చెప్పారుఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014పై కేంద్రమంత్రితో

## చర్చించిన డిప్యూటీ సీఎం

వివిధ కార్పొరేషన ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

## బీసీ సంఘాలతో మంత్రి పొన్నం భేటీ

కుల గణన నివేదికపై బీసీ సంఘాలు, బీసీ మేధావులతో మంత్రి చర్చిస్తున్నారు.ఈ భేటీలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బీసీ కమిషన్ సభ్యులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం నాయకుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళా భరణం కృష్ణమోహన్‌రావు, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, పలువురు బీసీ సంఘం నాయకులు, ప్రొఫెసర్లు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, తదితరులు హాజరయ్యారు.

## మూసీ పునర్జీవంపై పార్లమెంట్‌లో ప్రస్తావన..

### - 'జాతీయ నదీ పునర్జీవం'లో చేర్చాలని ఎంపీ అనిల్ డిమాండ్

హైదరాబాద్: మూసీనది పునర్జీవంపై రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ పార్లమెంట్‌లో ప్రస్తావించారు. శుక్రవారం జీరో అవర్‌లో మాట్లాడిన అనిల్‌కుమార్ యాదవ్.. మూసీనదిని జాతీయ నదీ పునర్జీవం పథకంలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద లోనే పుట్టి పెరిగిన ఆయన పార్లమెంట్‌లో మాట్లాడేందుకు దక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మూసీ విశిష్టతను, పునర్జీవం ఆవశ్యకతలను వివరించే ప్రయత్నం చేశారు.

మూసీనదికి గొప్ప చరిత్ర ఉందని, ఒకనాడు హైదరాబాద్ తాగునీటికి, వ్యవసాయానికి దోహదపడిన మూసీనది ప్రస్తుతం పూర్తిగా కలుషితమై మురుగు నాలాగా మారిందని తెలిపారు. హైదరాబాద్ నగర విస్తరణలో పలు కంపెనీల కాలుష్య వ్యర్థాలు, సీవరేజ్ వ్యర్థాలు మూసీలో కలుస్తున్నాయని, దీని పరివాహక ప్రాంతాల్లో జీవనోపాధి దెబ్బతిన్నదని వివరించారు. మూసీనదికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మూసీనది అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం తగిన నిధులిచ్చి సహకరించాలని డిమాండ్ చేశారు. మూసీనది పునర్జీవంతో నగరవాసులకు, రైతులకు, గంగపుత్రులకు జీవనోపాధి మెరుగవుతుందని తెలిపారు.

## స్థానిక ఎన్నికల నగరా.. స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ , స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది.జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

# ఢిల్లీ ఎన్నికల్లో కమలం జోరు...

**మొన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ, రేపు తెలంగాణ. ..**
**బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు.**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)

27 సంవత్సరాల తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం చాలా సంతోషకరమని ఢిల్లీ అయినా గల్లి అయినా ప్రజలు బిజెపితోనే ఉన్నారని, ప్రియతమ ప్రధాని మోడీ మరియు అమిత్ షా సారథ్యంలో పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చి దిద్దుతున్నారని కాబట్టే ఎక్కడ ఎన్నికలు జరిగిన ప్రజలు బీజేపీని గెలిపిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు.

ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ కి పెద్ద గాడిద గుడ్డు ఇచ్చారని ఈ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పూర్తిగా తన ఉనికిని కోల్పోయిందని అన్నారు. అదేవిధంగా ఆప్ కంచు కోటలను బిజెపి అభ్యర్థులు బద్దలు కొట్టారని, దేశ ప్రజలచూపు ఇప్పుడు మోడీ పాలన, మరియు బీజేపీ వైపు ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజలు వివేకవంతులు, విద్యావంతులు కాబట్టే అవినీతికి వ్యతిరేకంగా ప్రారంభించి, అవినీతి ఉభిలో కూరుకుపోయిన పార్టీని ఓటు అనే చీపురుతో ఓటమి పాలు చేశారని 12 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా దేశ రాజధాని డిల్లీ నీ అభివృద్ధి పదంలో నడపకుండా కేంద్ర ప్రభుత్వం మీద నేపము నెట్టుకుంటూ వచ్చారని ఢిల్లీని అవినీతి మరియు కాలుష్య కోరల్లోకి నెట్టివేశారని అన్నారు. ఇకపోతే దేశవ్యాప్తంగా జోడో యాత్ర మరియు న్యాయ యాత్ర చేసినటువంటి రాహుల్ గాంధీని మరియు కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఇదే ఉత్సాహంతో రేపు తెలంగాణలో జరిగే మూడు ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా విజయ ఢంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో అబద్ధపు, అలివికాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం కాలం అయినప్పటికీ ఇప్పటివరకు పథకాలు అమలు చేయకుండా కాలం వెళ్ల బుచ్చుతున్న రేవంత్ రెడ్డి నీ కూడా తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకున్నట్లే తెలంగాణ ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని రాబోయే కాలంలో తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలి..

**-సేంద్రియ సాగును ప్రోత్సహించాలి..**
**-మెగా ఆర్గానిక్ మేళాను ప్రారంభించిన .మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**









ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధవహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని దాని వల్ల అనారోగ్యాల భారీనపడుతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని టిడిపి ఆఫీస్ పక్కన గల సమీకృత కూరగాయల మార్కెట్ ఆవరణలో గ్రామ భారతి, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఆర్గానిక్ మేళాను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని తెలిపారు. రసాయనాలు ఎక్కువగా వినియోగించిన ఆహార పంటలను తినడం వల్ల అనారోగ్యాల భారీనపడుతున్నారన్నారు. ముఖ్యంగా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు ప్రజలు గురవుతున్నారన్నారు. జంక్, ఫాస్ట్ ఫుడ్లకు బదులు సేంద్రియ పద్దతిలో ఎటువంటి రసాయనాలు వాడకుండా పండించిన పంటలను ఉపయోగించడం వల్ల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునని మంత్రి తెలిపారు. మన పూర్వీకులు మనం తినే ఆహార పదార్థాలను ఇంటి పేరట్లోనో, చేలల్లోనో పండించుకుని తినే వారని అందువల్లనే ఆరోగ్యంగా ఉండేవారని మంత్రి తెలిపారు. ఇప్పుడు ప్రజలు కూడా అవిధంగా సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన ఆహార పంటలను వినియోగించాలని తెలిపారు. ప్రభుత్వం తరుపున కూడా సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్గానిక్ మేళాను ఏర్పాటు చేసిన నిర్వహకులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత నెలలో నిర్వహించిన ఆర్గానిక్ మేళాకు అపూర్వ స్పందన లభించిందని ఆయన తెలిపారు. వినియోగదారుల స్పందన మేరకు ప్రతి నెల రెండవ శనివారం, ఆదివారం ఆర్గానిక్ మేళాను గ్రామభారతి, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేళాలో సేంద్రియ పద్ధతిలో సాగు చేసి పండించిన కూరగాయలు, పండ్లు, చిరు ధాన్యాలు, దంపుడు బియ్యం, దేశవాళి ఆవు నెయ్యి, గానుగ నూనెలు, వనమూలికల పొడులు, పసుపు, బెల్లం, తేనె, చేనేత వస్త్రాలు, జూట్ బ్యాగులు వంటివి లభిస్తాయని తెలిపారు. ఆదివారం కూడా ఆర్గానిక్ మేళా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం సేంద్రియ పద్దతిలో సాగు చేసిన పంటలను ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు మిక్కిలినేని - మంజుల నరేందర్, చావా నారాయణరావు, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రామభారతి బాధ్యులు కుతుంబాక మాధవి, నాగేశ్వరరావు, నరేంద్ర స్వరూప్, సేంద్రియ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నీ విజేతగా ఫైర్ ఉద్యోగులు...

**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, ఫిబ్రవరి 08(అక్షరంన్యూస్):**

పినపాక, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా గోపాలరావు పేట గ్రామంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా అగ్నిమాపక జట్టు నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో అగ్నిమాపక జట్టు, బిటిపీఎస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ జట్టు తలపడ్డాయి. ఈ పోటీలో తొలుత బ్యాటింగ్ చేసిన బిటిపీఎస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 68 పరుగులు సాధించగా, 69 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన అగ్నిమాపక జట్టుకు తొలి 5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి కేవలం 22 పరుగులతో కష్టాల్లో ఉన్న ఫైర్ టీం ని చంటి,మధు లు 6 7 ఓవర్లలో బౌండరీలతో చెలరేగడంతో నాలుగు బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన అగ్నిమాపక జట్టు క్రీడాకారుడు మధు కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, టోర్నీ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన బిటిపీఎస్ క్రీడాకారుడు రమేష్ కి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. విజేతలకు పినపాక తహశీల్దార్ అద్దంకి నరేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నరేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులను ఒక వేదిక మీదకు తీసుకువచ్చే విధంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం వలన ప్రభుత్వ శాఖల ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది అన్నారు. నిత్యం విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉండే ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి క్రీడలలో పాల్గొనడం వలన మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి క్రాంతి కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు,



ఎన్.ఆర్.ఐ. కూనారపు ప్రసాద్, వినోద్ కుమార్, సతీష్ రెడ్డి, వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, భూరా శంకర్, కీసర సుధాకర్ రెడ్డి, ముక్కు మహేష్ రెడ్డి, సనప భరత్, కొంపెల్లి సంతోష్, గాడుదల దిలీప్, నగేష్, కోటి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.


## వికసించిన కమలం కుంభ మేళలో కొట్టుకుపోయిన ఇతర పార్టీలు

**వికసిత్ భారత్ కు జై కొట్టిన ఢిల్లీ ప్రజల అప్ పార్టీని చీపురుతో సహా ఉడ్చేసిన ఢిల్లీ ఓటర్లు**

వరంగల్ జిల్లా /పరకాల టౌన్ /అక్షరం న్యూస్ :తెలంగాణ, కర్ణాటక కాంగ్రెస్ పాలనను చూసి చీకొట్టిన ఢిల్లీ మేధావులు పరకాలనియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి తోనే మనసంతా.. మన నరేంద్ర మోడీ తో నే మేమంతా అని చాటిన ప్రజలకు కృతజ్ఞతలు. ఢిల్లీ ఫలితలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో ముందజలో వుండి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్బంగా పరకాల పట్టణ శాఖ బిజెపి శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి ఢిల్లీ విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న కాళీ ప్రసాద్ రావు. ఈ సందర్బంగా మాట్లాడుతూ దాదాపు 27ఏళ్ళ తర్వాత ప్రజలు ఢిల్లీ పీఠానికి పట్టం కట్టారని, డిల్లీ ప్రజలు చీపిరితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని కాళీ ప్రసాద్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని, అవినీతి,కుంభకోణాలు, జైలు పార్టీలు మాకు వద్దని ఢిల్లీ ఓటర్లు భావించారన్నారు. డిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని, మేధావి వర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మేధావి వర్గం, ఉద్యోగ ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో మీ సమస్యల గురించి ప్రశ్నించేది బీజేపీ ఒక్కటే అని కాళీ ప్రసాద్ రావు గారు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం పట్టణ,మండలం, నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



## నూతన తాసిల్దారుగా జె సునీత



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 08**

(అక్షరం న్యూస్) ఓదెల మండల తాసిల్దారుగా జె సునీత బాధ్యతలు చేపట్టారు గతంలో కాల్వ శ్రీరాంపూర్ తాసిల్దార్ గా పనిచేసి తర్వాత కలెక్టర్ కార్యాలయంలో పనిచేసిన సునీత ఓదెల తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన తాసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ జె సునీత మాట్లాడుతూ రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు తప్పకుండా కృషి చేస్తానని నేరుగా రైతులు తమ వద్దకు వచ్చి సమస్యలు చెప్పుకోవచ్చని సరియైన సమస్యలు ఉంటే తప్పకుండా పరిష్కరిస్తామని ఎప్పటికప్పుడు సమస్యలపై అందరితోటి కలిసి పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని తాసిల్దార్ జె సునీత అన్నారు

## వ్యాపారులు జీవితాలను రోడ్డుమీద పడేయడమేనా అభివృద్ధి

= గోదావరిఖని వ్యాపారులంటే ఎమ్మెల్యే కు ఎందుకంత కక్ష
= భయాందోళనలకు గుర్రైతున్న వ్యాపారవర్గాలు
= తొలగించిన నిర్మాణాలకు నష్టపరిహారం చెల్లించాలి
= రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ప్రధాన వ్యాపార కేంద్రం లక్ష్మీనగర్ లో అభివృద్ధి పేరుతో రోడ్డ వెడల్పుల సాకుతో దుకాణాలు కుల్చడంతో వ్యాపారులంతా భయాందోళనలను గుర్రైతున్నారు.వ్యాపారస్తుల జీవితాలను కొల్లగొట్టి వారి జీవితాలను రోడ్లపాలు చేయడమేనా అభివృద్ధా అని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ప్రశ్నించారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చిరు వ్యాపారులు దుకణాలు కుల్చి సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. వ్యాపారులకు శాపంగా కాంగ్రెస్ పాలన మారిందన్నారు. గోదావరిఖని పై స్థానిక ఎమ్మెల్యేకు ఎందుకు అంతా కక్ష అని ప్రశ్నించారు. రాజకీయంగా మాపై ఏమైనా కక్ష ఉంటే ఉండొచ్చు కానీ దాన్ని వ్యాపారస్తులపై చూపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. తమ హాయంలో రామగుండం నియోజకవర్గ?నికి మెడికల్ కళాశాల, సబ్ రిజిస్టర్ కార్యాలయం తీసుకువచ్చామని, సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని స్దానిక ఎమ్మెల్యే రామగుండం లో ఎర్పాటు చేయుంచుకున్నారని చెప్పారు. పెళ్లిల్ల సీజన్ కావడంతో చిన్న చిన్న వ్యాపారస్తులకు వ్యాపారాలు జరిగే సమయమని ఈ క్రమంలో వ్యాపార కేంద్రంలో కుల్చివేతలు చెపట్టడంతో వ్యాపారాలు దివాళా తీసున్నయన్నారు. అప్పులు చేసి వ్యాపారులు చేసుకుని జీవించే వారికి దుకాణాలు కూల్చివేయడంతో వారు రోడ్డున పడుతున్నారని వ్యాపారస్తులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రత్యామ్నాయం చూపెట్టిన తర్వాతనే కూ ల్చివేతలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ గాంధీ నగర్లో కుల్చివేసిన చిరు వ్యాపారులకు ఇప్పటి వరకు ప్రత్యామ్నాయ చూపలేదని వెంటనే వారికి నష్టపరిహారం చేల్లించాలన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో మాజీ కార్పొరేటర్ బాదె అంజలి నాయకులు నారాయణదాసు మారుతి రాకం వేణు బోడ్డు రవీందర్ సట్టు శ్రీనివాస్ జక్కుల తిరుపతి మేతుకు దేవరాజ్ తోకల రమేష్ ఇరుగురాళ్ల శ్రావన్ ఆవునూరి వెంకటేష్ బచ్చాల రాములు కనకలక్ష్మి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్టీపీసీలో విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 9న జ్యోతి నగర్ టౌన్షిప్ లో నిర్వహిస్తున్నామని అధ్యక్షులు రాప్ కిషన్ ప్రధాన కార్యదర్శి ముత్యాలు తెలిపారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ ద్వైపాక్షిక కమిటీ సభ్యులు ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బాబర్ సలీం పాషా ఈజీఎంహెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు ఎన్టిపిసి రామగుండంలో ఉద్యోగం చేస్తూ రిటైర్ అయిన ఉద్యోగులు అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారని వారు వివరించారు

## బీజేపీ విజయోత్సవ సంబరాలు



**ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 08(అక్షరం న్యూస్)**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన శుభ సంధర్భంగా ఓదెల మండలం కొలానుర్. కనగర్తి పొత్కపల్లి గ్రామాల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బాణసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా మండల అధ్యక్షులు. కారంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఢిల్లీ ఫలితాలు తెలంగాణా లో కూడా పునరావృతం కనున్నాయని తెలంగాణా లో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని తెలిపారు,,

## ఠాగూర్ సినిమా రేంజ్ లో వైద్యం

**హాస్పిటల్ అరాచకం పై కమ్యూనిష్టు పార్టీ ధర్నా**

మియాపూర్ ఫిబ్రవరి 8 అక్షరం ప్రతినిధి మియాపూర్ పరిధిలో చనిపోయిన మనిషికి ఠాగూర్ సినిమా రేంజ్ లో వైద్యం చేసి డబ్బులు వసూలు చేసిన సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ యజమాన్యం. ఈ నేపథ్యంలో కమ్యూనిష్టు పార్టీ నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంనకు చెందిన సుహాసిని అనే అమ్మాయి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా సిద్ధార్థ్ ఆసుపత్రి లో మరణించింది.. చనిపోయాక కూడా శవానికి ట్రీట్ మెంట్ చేస్తూ డబ్బులూ వసూలు చేశారు. విషయము తెలిసి బాధిత కుటుంబానికీ మద్దతు గా సిద్దార్థ హాస్పిటల్ అరాచకం పై కమ్యూనిష్టు పార్టీ ధర్నా చేసి నిరసన తెలిపారు.



# ఘనంగా జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ముగింపు వేడుకలు

-మూడు రోజులు పాటు విజయవంతంగా జరిగిన స్పోర్ట్స్ మీట్
-గెలిచిన విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్







**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**
మూడు రోజుల పాటు జరిగిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ముగింపు వేడుకలు జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా పోలీస్ శాఖలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ 100 మీటర్స్ పరుగు పందెం ఫైనల్, టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్ లను తిలకించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని తమ ఆసక్తిని చూపినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఉత్కంఠ భరితంగా సాగిన కొన్ని క్రీడా పోటీలను చూసి సిబ్బంది లోని పోరాట పటిమను గమనించానని తెలిపారు.వయసుతో కూడా సంబంధం లేకుండా కొంతమంది అధికారులు,సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని తెలిపారు.ఈ స్పోర్ట్స్ మీట్లో విభాగాల వారీగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేసి మెడల్స్ ను అందజేశారు.పోటీ ప్రపంచంలో గెలుపోటములు సహజమని,క్రీడలలోనే కాదు జీవితంలో కూడా ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.స్పోర్ట్స్ మీట్ ను అద్భుతంగా ఏర్పాటు చేసిన అధికారులు,సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సబ్ డివిజన్ల వారీగా క్రీడాకారులు స్పోర్ట్స్ మీట్ ముగింపు పేరెడ్ తో ఎస్పీ కి గౌరవ వందనాన్ని సమర్పించారు.భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ విజ్ఞప్తి మేరకు జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2025 ను ముగిస్తున్నట్లుగా ప్రకటించారు.తదనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని పోలీసు అధికారులు,సిబ్బంది తమ అనందత్సవాలను వ్యక్తపరిచారు.

## పెద్దమ్మతల్లికి పాత పాల్వంచ దేవాలయాల నుండి చీరె, సారె సమర్పణ





**-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**
తెలంగాణా రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తింపబడుతున్న శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 10 వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా పాత పాల్వంచలోని షిర్డీ సాయి బాబా, మైసమ్మతల్లి దేవాలయాల నుండి జగన్నాధపురంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారికి, శివునికి చీరె, సారె సమర్పించారు. శనివారం పాత పాల్వంచలోని 9 దేవాలయాల నుండి పూజారులు పురాణం పవన్ కుమార్ శాస్త్రి, చిలుకూరు దినకర శాస్త్రి ల ఆధ్వర్యంలో చీరె, సారె, పట్టు వస్త్రాలు, సలివిడి పెద్దమ్మతల్లికి సమర్పించారు. పాత పాల్వంచ నుండి అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు జగన్నాధపురంలోని పెద్దమ్మతల్లికి సారె సమర్పణలో పాల్గొన్నారు. రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయాల కమిటీ బాధ్యులు ముత్యాల కోటేశ్వరరావు, వంగ రమేష్, మశానం శరత్, కోసూరి కిరణ్, మల్లేష్, ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, బాదార్ల జోషి, మహీపతి రామలింగం, కందుకూరి రాము, చింతా నాగరాజు, నూతక్కి శ్రీనివాసరావు, గంధం నర్సింహారావు, నందా నాయక్, శివ, బానోత్ బాలాజీ, పాశం నర్సింహారావు, లోగాని సత్యం, జనార్దన్ రెడ్డి, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, గంధం వెంగళరావు, గడియకట్ట మహిళా భక్తులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి సీఏస్ కు వినతిపత్రం అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్,మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో సమావేశమయ్యారు.ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే అశాస్త్రీయంగా,కాకి లెక్కలతో తప్పులతడకగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్ లు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలి రోజుల్లో ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52 శాతం ఉంటే,ఈ ప్రభుత్వం వెల్లడించిన నివేదికలో 46 శాతంగా చూపడం పట్ల తమ జాతి ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.ఈ తప్పువతడకలను సరిదిద్దేందుకు గాను వెంటనే రీ సర్వే జరిపించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ చట్టం తీసుకువచ్చాకే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారికి శనివారం సాయంత్రం వారు వినతిపత్రం సమర్పించారు.ఆ తర్వాత సచివాలయం మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ,ఈ ప్రభుత్వం నిండు శాసనసభ సాక్షిగా వెల్లడించిన కులగణన నివేదిక బీసీ అవమానపర్చే,అణగదొక్కే కుట్రగా కనిపిస్తున్నదని ఆందోళన చెందారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తున్నదన్నారు.మనదేశంలో జనాభా పెరుగుతుందే తప్ప తగ్గడమనేది జరుగదన్నారు.పార్లమెంట్ లో ప్రతి రోజు రాజ్యాంగం ప్రతిని చేతబట్టుకుని కాంగ్రెస్ అధినాయకుడు రాహూల్ గాంధీకి తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియదా?అని ఎంపీ రవిచంద్ర ప్రశ్నించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బీసీలకు సముచిత గౌరవం దక్కిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఎంపీ వద్దిరాజు వివరించారు.బీసీల పట్ల తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాన్ని బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులం ప్రధాని నరేంద్రమోడీని కలిసి వివరిస్తామని, సమన్యాయం కోసం పార్లమెంటులో బలమైన గళాన్ని వినిపిస్తామని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల మాట్లాడుతూ,గద్దెపై కూర్చుని తమ గూడు కూల్చుతమంటే ఊర్కోబోమని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేషజాలకు పోకుండా,మొండితనాన్ని విడనాడి వెంటనే రీ సర్వేకు ఆదేశాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.డెడికేషన్ డే ప్రకటించి సర్వే జరిపించాలని,వివరాలను బహిరంగపర్చి 3 రోజుల ఎటువంటి అభ్యంతరాలు లేనిపక్షంలో తుది నివేదిక రూపొందించాలని కమలాకర్ ప్రభుత్వానికి సలహానిచ్చారు.విలేకరుల సమావేశంలో మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ, జనాభాలో మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందేనని స్పష్టం చేశారు.రాష్ట్ర జనాభాలో బీసీలు 53 శాతం ఉంటే,అది కేవలం 46 శాతం అంటూ తప్పుడు లెక్కలు చూపి ప్రభుత్వం తమ గొంతు కోసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తమ న్యాయమైన హక్కుల సాధనకు, వాటా దక్కించుకునేందుకు బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,తమ బీసీ జాతి జనాభాను తక్కువగా చూపి అవమానిస్తే, అణగదొక్కాలని చూస్తే సహించబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తమిళనాడు తరహాలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 42 శాతం రిజర్వేషన్స్ అమలుపర్చాలని,వాటికి చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఎంపీ రవిచంద్ర శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, బీఆర్ఎస్ ప్రముఖులు డాక్టర్ ఆంజనేయ గౌడ్,ఉపేంద్రాచారి,కోతి కిశోర్ గౌడ్ తదితరులు సీఏస్ శాంతకుమారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.



## విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం

**నాణ్యమైన భోజనానికి కలెక్టర్ పిలుపు**




**రంగారెడ్డి ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**
జిల్లాలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం గండిపేట మండలంలోని నార్సింగ్ లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఆకస్మికంగా పర్యటించిన ఆయన, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, తరగతుల స్థితిగతులు, పర్యావరణ పరిశుభ్రతపై సమీక్ష నిర్వహించారు.

విద్యార్థులతో ప్రత్యక్ష పరామర్శ తన పర్యటన సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ, వారికి అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా భోజనాన్ని పరిశీలించి, పిల్లలకు స్వచ్ఛమైన, పోషకమైన, రుచికరమైన ఆహారం అందాల్సిన అవసరాన్ని వ్యక్తం చేశారు. ఆహారాన్ని సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలోని డైనింగ్ హాల్, క్లాస్ రూములు, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి, అందులో నిల్వ ఉంచిన కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించారు.

నాణ్యమైన బోధన %-% ఉత్తమ ఫలితాల లక్ష్యం

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతోందా? అనే విషయాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్, ఉపాధ్యాయులకు పలు కీలక సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేసి పునశ్చరణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.

అలాగే, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని, పదవ తరగతి విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట నర్సింగ్ మున్సిపల్ కమిషనర్, పాఠశాల అధికారులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.సామాజిక సంక్షేమ పాఠశాలలకు శుభపరిణామం ఈ తనిఖీ ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాలపైన అధిక దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవడం గమనార్హం. పిల్లల భవిష్యత్తు మెరుగుపరిచే ఈ విధానం, జిల్లాలోని ఇతర పాఠశాలలకు కూడా ఆదర్శంగా నిలవనుంది. “ఆహారం ఆరోగ్యానికి మూలం, విద్య భవిష్యత్తుకు మార్గం” అనే సిద్ధాంతాన్ని నిజం చేసేలా అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## గ్రామపంచాయతీ మండల జిల్లా పరిషత్ ఎన్నికల విధులు నిర్వహించు సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలి!

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**
గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల విధులు నిర్వహించు సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పంచాయతి, మండల, జిల్లా ప్రజా పరిషత్తు ఎన్నికలు నిర్వహణకు సిబ్బంది నియామకం, శిక్షణా కార్యక్రమాలు నిర్వహణ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, మాస్టర్ ట్రైనర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా సాగేందుకు అవసరమైన సిబ్బంది నియామకం చేపట్టి, వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించుటకు సిబ్బందికి శిక్షణ అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను సమగ్రంగా అర్థం చేసుకుని, సక్రమంగా విధులు నిర్వహించడానికి శిక్షణ కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని తెలిపారు. ఎన్నికల విధులకు అవసరమైన సిబ్బందిని సకాలంలో నియమించి, వారికి విధుల నిర్వహణ ప్రక్రియపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు భూపాలపల్లి, కాటారం డివిజన్లు వారిగా షెడ్యూల్ తయారు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని, అపుడే ఎన్నికలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల ఎంపీడీఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)**
ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర చికిత్స పొందిన పేదలను ఆదుకునేందుకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను.. ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ శనివారం పంపిణీ చేశారు. సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలకు సంబంధించి పలువురికి రూ.1.10 లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ సిఫారసుతో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ ఓసీలు వేగంగా మంజూరు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్నాతండా మాజీ సర్పంచ్ బానోత్ పాపా నాయక్, నాయకులు మాజీద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే ఇండ్ల స్థలాలు సాధ్యం..

**దశల వారి ఉద్యమాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలి..జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు**

**యుద్ధభేరి మోగించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 ( అక్షరంన్యూస్)**
మూడు దశాబ్దాల జర్నలిస్టుల సొంతింటి కల సహకారం చేసుకునేందుకు జర్నలిస్టులు ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఖమ్మం స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన శనివారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకోసం జరిగిన యుద్ధభేరి సన్నహాక సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పాల్గొని ప్రసంగించారు. అనేక ఏండ్లుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగించటం బాధాకరమని అన్నారు. ఇప్పటికే అనేకమార్లు మంత్రులను, అధికారులను సంప్రదించామని కానీ అనుకున్న లక్ష్యం ఇంకా నెరవేరలేకపోవడం బాధను కలిగిస్తుందన్నారు. మూడు ప్రధాన జర్నలిస్ట్ యూనియన్లు అయిన ఐజేయు, టీజేఎఫ్, ఫెడరేషన్ తో పాటు హౌసింగ్ సొసైటీ కృషితో అధికారుల ఆమోదంతో ఏ అడ్డంకి లేకుండా ఇండ్ల స్థలాలు వచ్చాయనుకున్న సందర్భంలో కుంటి సాకులతో అడ్డు పడడం తీవ్ర నిరాశలకు లోనయ్యామని అన్నారు. మూడు ప్రధాన యూనియన్లు, హౌసింగ్ సొసైటీ తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీతో కలసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్రెస్ క్లబ్ వేదికగా యుద్ధభేరి మోగించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, టీజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు అమరవరపు కోటేశ్వరరావు, పసుపులేటి సత్యనారాయణ, హెచ్ఎంటీవీ గణేష్, సీనియర్ సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారులు నామా పురుషోత్తం, బిక్కి గోపి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జర్నలిస్ట్ నాయకులు టీఎస్ చక్రవర్తి, ఎస్.కె జానీపాషా, మేడి రమేష్, గోవింద్, సంతోష్, పాశం వెంకటేశ్వర్లు, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, ఖాసిం, ప్రభాకర్ రెడ్డి, మందుల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావు, నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకట్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండల కమిటీవిశ్వబ్రాహ్మణ ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ /తల్లాడ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్ )**
తల్లాడ మండలం విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి స్థలదాత రెడ్డెం వీర మోహన్ రెడ్డి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఆస్థాన పండితులు రామడుగు నరసింహ చారి విచ్చేసి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వా న్ని శాసించిన విశ్వకర్మ కాలజ్ఞాన రచన కర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహావిష్కరణ ఎంతో మనోతనమైంది అని ఈ కులంలో పుట్టిన మనం ఎంతో అదృష్టవంతులము అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ కృష్ణ,కోశాధికారి గంటల వెంకటాచారి, ఉపాధ్యక్షులు ఇందు రవి, జాయింట్ సెక్రెటరీ సంబోజు పరిపూర్ణాచారి, వ్యవస్థాపక అధ్యక్షులు బాజోజు శేష భూషణం,గౌరవ సలహాదారులు ఇందోజు బ్రహ్మయ్య, బండారు వీరబ్రహ్మం, తాటికొండ సత్యనారాయణ, కొక్కొండ సత్యం, కొక్కొండ నరసింహ చారి,కొక్కొండ వీరభద్రా చారి,సుబ్రమణ్యం,కొక్కొండ వాసు, బండారు భాస్కర్,మల్లెల వెంకట చారి,మహిళ సంయుక్త కార్యదర్శి తాటికొండ పద్మావతి, కత్తరోజు సునీత తదితర విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్ క్లబ్ ప్రెసిడెంట్ భీమిశెట్టి భాస్కరరావుకు డాక్టరేట్




**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 08 అక్షరం న్యూస్**
పెద్దపెల్లి జిల్లా రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో ఉద్యాన శాస్త్రవేత్తగా పనిచేస్తున్న భీమిశెట్టి భాస్కరరావు శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో గత ఆరు సంవత్సరాలుగా స్టడీస్ ఆన్ ప్రేపరషన్ అఫ్ డ్రాగన్ ఫ్రూట్ హైలోసెరుస్ పాలిరెహిజుస్ అండ్ బర్ణయార్డ్ మిల్లెట్ ఇచనిచలో ఫ్రమాంటాసె బేసడ్ కంపోసతే ఫ్లోర్ బిస్యూయిట్స్ అనే అంశంపై డాక్టర్. ఎ.కిరణ్ కుమార్ డాక్టర్. ఎ.భగవాన్ మరియు డాక్టర్. జే. కే.దెమ్రే మహారాష్ట్ర సీనియర్ ప్రొఫెసర్స్ పర్యవేక్షణలో మొట్టమొదటిసారిగా డ్రాగన్ ఫ్రూట్ మరియు బర్ణయార్డ్ మిల్లెట్ ఊదలు.ఉపయోగించి వివిధ నిష్పత్తులలో పరిశోధనలు చేసి బిస్కెట్స్ ను తయారు చేయడం జరిగిందని ఇప్పటివరకు వివిధ రకాల పండ్లు మరియు చిరుధాన్యాలను ఉపయోగించి బిస్కెట్స్ ను తయారు చేయడం జరిగింది కానీ డ్రాగన్ ఫ్రూట్ పౌడర్ మరియు ఊదలను ఉపయోగించి బిస్కెట్స్ తయారు చేయడం ఇదే ప్రథమం అని తెలిపారు ఊదలలో ఉన్న తక్కువ కార్బోహైడ్రేట్స్ మరియు డ్రాగన్ ఫ్రూట్ లో ఉన్న అనేక రకమైన పోషకాలు వ్యాధి నిరోధక కారకాలు రక్తంలోని చక్కెర స్థాయిని నియంత్రించే గుణమును కలిగి ఉండటం వలన వీటి నుండి తయారుచేసిన బిస్కెట్స్ డయాబెటిక్ పేషెంట్స్ చక్కర వ్యాధి కలిగి ఉన్నవారికి ఒక వరమని చెప్పుకోవచ్చు ఈ అంశంపై పలు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలను సమర్పించారు ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ పెద్దపల్లి సభ్యులందరికీ డాక్టర్ భాస్కర రావును ఘనంగా సన్మానించి వారి యొక్క పరిశోధనలు సేవలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్ కుమార్ రీజన్ చైర్పర్సన్ వేల్పూర్ సంపత్ రావు కోశాధికారి డాక్టర్ వినోద్ ఉపాధ్యక్షులు అతీఫ్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ కాంక్రీట్ శ్రీనివాస్ పాల్గొని అభినందించినారు

# హుస్నాబాద్‌లో బిజెపి శ్రేణుల సంబరాలు..



**హుస్నాబాద్ /సిద్దిపేట ఫిబ్రవరి 08(అక్షరం న్యూస్ )**
దేశరాజధాని డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ విజయదుందుబి మోగించి అధికారంలోకి రావడంపట్ల సంతోషం వ్యక్తంచేస్తూ బిజెపి హుస్నాబాద్ పట్టణఅధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి , స్వీట్ల పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు. పాలుగోన్నా బిజెపి రాష్ట్రకౌన్సిల్ సభ్యులు లక్కీరెడ్డి తిరుమల మాట్లాడుతూ దేశంలో ఏమూలన ఎన్నికలు నిర్వహించిన ప్రజలు బిజెపిని అదరిస్తున్నారని ఇది ప్రజలకు బిజెపి పైన వున్నా విశ్వాసం.మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమకార్యక్రమాలు అని పేర్కొన్నారు. అదేవిధంగా అక్కన్నపేట మండలఅధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడ్తు తెలంగాణ నుండి ఢిల్లీ వెళ్లి ఎన్నికలప్రచారం నిర్వహి ంచిన రాష్ట్రముఖ్యమంత్రి–పెద్దలకు ఢిల్లీ ప్రజలు గాడిది గుడ్డు బహుకరించడం సంతోషదాయకమని తెలంగాణ రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడించాటానికి ఎదురుచేస్తూనారని అన్నారు.ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి శంకర్ బాబు మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు బిజెపిని గెలిపించి ఢిల్లీ అభివృద్ధి బాటలు వేశారని, 47 స్థానాలలో బిజెపిని గెలిపించిన ప్రజలకు పార్టీ పక్షాన ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వినర్ వేణుగోపాల్ రావు,బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి కర్ణాకంటి నరేష్, మహిళమోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి శ్రీమతి తోట స్వరూప, కిసాన్ మోర్చా రాష్ట్రకార్యవర్గ సభ్యులు వీరచారి, హుస్నాబాద్ మండలఅధ్యక్షులు భూక్యా సంపత్, పట్టణప్రధానకార్యదర్శులు తగరం లక్ష్మణ్, రాయికుంట చందు, అక్కన్నపేట ప్రధాన కార్యదర్శి చెరకు సంపత్ ఉపాధ్యక్షులు తోట సమయ్య, రాంప్రసాద్, భోగ మహేష్,బీజేవైఎం జిల్లా అధికారప్రతినిధి భూశంకర చారి బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పోలోజు రాజేందర్, ఎర్రోజు సాయికృష్ణ,సీనియర్ నాయకులు వెల్దండి రాజేంద్ర ప్రసాద్, అనంతస్వామి,పుదారి కిష్టయ్య,రైనా నాయక్, బాలరాజు,నారోజు నరేష్, ఆశదాపు శ్రీనివాస్, మోర రమేష్, బొల్లి సుధాకర్,పాల్గొన్నారు.

## రెవిన్యూ ట్రేడ్ లైసెన్స్ ఎల్ఆర్ఎస్ మేళలను సద్వినియోగం చేసుకోవాలి

### పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 08 అక్షరం న్యూస్**
తేదీ 10-02-2025 సోమవారం నుండి 25-02-2025 వరకు రెవిన్యూ ట్రేడ్ లైసెన్స్ మరియు %హా=హా% మేళ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని అని ఈ అవకాశాన్ని పెద్దపల్లి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు రెవెన్యూ కు సంబంధించిన కొత్త ఇంటి నంబర్లు పేర్లు తప్పు ఉన్నట్లయితే పేరు మార్పిడి కొరకు ట్రేడ్ లైసెన్స్ కు సంబంధించి పాత ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ కొరకు మరియు కొత్త ట్రేడ్ లైసెన్స్ అప్లికేషన్ కొరకు మరియు ఎల్ఆర్ఎస్ సంబంధించి మీ అనధికార ప్లాట్‌ను క్రమబద్ధీకరించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చ్ 31 వరకే చివరి అవకాశం కల్పించింది కావున ప్రతిఒక్కరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ఈ యొక్క మేళలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కోరారు

## ఢిల్లీలో బిజెపి విజయం వైరాలో

### సంబరాలు జరుపుకున్న బిజెపి శ్రేణులు ..



**ఖమ్మం/ జిల్లా వైరా ఫిబ్రవరి 8 (ప్రజా పాలన)**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించటంతో వైరా బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు శ్రీ అనుమోలు వెంకటకృష్ణ మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం చాలా సంతోషకరమని, ఢిల్లీ అయినా గల్లీ అయినాప్రజలుబిజెపితోనే ఉంటారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీద నమ్మకంతో హోంమంత్రి అమిత్ షా, బిజెపి అధ్యక్షులు జేపీ నడ్డా సారధ్యంలో పార్టీ అంచలంచెలుగా ఎదుగుతూ దేశాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్న రని దేశంలో ఎక్కడా ఎన్నికలు జరిగినా ప్రజలు బిజెపిని గెలిపిస్తున్నారని, లక్కీర్ పాలసీతో ఢిల్లీని సర్వనాశనం చేశారని, అమ్ ఆద్మీ పార్టీ కీలక నేతలు మాజీ సీఎం కేజ్రీవాల్ , సత్యేంద్ర జైన్ , సిసోడియా ఓటమి చెందారని, ఢిల్లీలో ఆంక్షలను లెక్కచేయకుండా ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని చీపురుతో ఉడ్చి వేశారని, కాంగ్రెస్ పార్టీకి ఒక్క స్థానం కూడా ఇవ్వకుండా ఢిల్లీ ప్రజలు బుద్ధి చెప్పారని బిజెపి పార్టీని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన శ్రీ అనుమోలు వెంకటకృష్ణ . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంపసాల వరద రాజులు, పార్టీ నాయకులు , శ్రేణులు పాల్గొన్నారు.

## వెంపటి రంగారావు కి నివాళులర్పించిన టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ వైరా ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**
వైరా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందిన వైరా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంపటి రంగారావు దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంపటి రంగారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల సంతోష్ , మిట్టపల్లి రాఘవరావు వారు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్ర్రాలలో పౌష్టిక హారం పై అవగాహన



**మద్నూర్ /ఫిబ్రవరి 08 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
మద్నూర్ మండల కేంద్రంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలలో యూనిసేఫ్ సభ్యులు పర్యటించడం జరిగిందని సీడిపిఓ కళావతి రాథోడ్ తెలిపారు. శనివారం రోజున యూనిసేఫ్ బృందం సభ్యులు అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు అందుతున్నటువంటి పౌష్టిక హారం నాణ్యత, విద్యార్థులకు బేసిక్ శిక్షణ, అంగన్వాడీ కేంద్ర వాతావారణం వాటి చుట్టూ ఉన్నటువంటి పరిశుభ్రత పర్శిలించారు. యూనిసేఫ్ సభ్యుల బృందం అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్నటువంటి విద్యార్థుల ఇంటికి నేరుగా వెళ్లి పిల్లల యొక్క తల్లిదండ్రుల ద్వారా అంగన్వాడీ కేంద్రంలో అందుతున్నటువంటి పోషకాలపై అవగాహన కల్పించారు. పిల్లల యొక్క పోషణ తో పాటు బేసిక్ విద్య అంగన్వాడీ కేంద్రాలలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సీడిపిఓ కళావతి రాథోడ్, మండల అంగన్వాడీ సూపర్ కవిత, ఆయా అంగన్వాడీ టీచర్లు, పిల్లల యొక్క కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇరవై ముఖ్యమైన ప్రజా సమస్యలపై మంత్రి తుమ్మలకు వినతిపత్రం..

### రోడ్లు వెడల్పు, ట్రాఫిక్ సమస్యలు, ఇంటి స్థలాలు, పెన్షన్ లు, రేషన్ కార్డులు తదితర ప్రజా సమస్యపై దృష్టి సారించిండి .. పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**

గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వడంలో గత ప్రభుత్వం విఫలం అయింది అని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో వివిధ స్కీమ్స్ పేరుతో దరఖాస్తులు తీసుకొంది అని వెంటనే ఖమ్మం అసెంబ్లీ పరిధిలో అర్హత వున్న వారికి ఇంటి స్థలాలు, ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షలు ఇవ్వడం, మరియు పెన్షన్ లు, రేషన్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు. నగరంలో వివిధ ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం వేలాది కుటుంబాలు వచ్చి నివాసం వుండటంతో గత ఐదు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ పెరిగింది అని ఈ నేపథ్యంలో ప్రధాన రహదారులు వెడల్పు చేయాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. నూతన బస్టాండ్, ముస్తఫా నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని, వాణిజ్య సముదాయాలు వున్న చోట్ల వన్ వే ట్రాఫిక్ ఏర్పాటు చేయాలని కోరారు. బస్సు డిపో రోడ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు రోడ్ విస్తరణ చేయాలని, పాత సిపిఐ ఆఫీస్ రోడ్, మరియు రైల్వే స్టేషన్ రోడ్, పాత మున్సిపల్ నుంచి వయా రిక్కా బజార్ మీదుగా చర్చి కాంపౌండ్ వరకు, కమాన్ బజార్ రోడ్, పిఎస్ ఆర్ రోడ్ వెడల్పు చేయాలని అదే విధంగా వంటి నగరంలో వివిధ ప్రధానమైన రోడ్లు విస్తరణ చేయాలని కోరారు. ప్రకాష్ నగర్ నుంచి శ్రీనువాస్ నగర్ మీదుగా నూతనంగా వస్తున్న రహదారి మార్పులు చేసి పేదలు వుండే గుడిసెలకు నష్టం జరగకుండా చూడాలని వారు కోరారు. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి ఆరోపణలు తీవ్రంగా వున్నాయని, సామాన్య ప్రజలకు కార్పొరేషన్ కార్యాలయంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నెలల తరబడి తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది అని, అధికారుల ఆగడాలపై దృష్టి సారించాలి అని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, నెలలు తరబడి కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన బకాయిలను ఇప్పించాలని కోరారు. సాగర్ కాల్వపై మూడు చోట్ల బ్రిడ్జి లు ఏర్పాటు చేయాలని, రాపర్తి నగర్ బైపాస్ రోడ్ బ్రిడ్జి ను వెడల్పు చేయాలని మంత్రి దృష్టికి ప్రతినిధి బృందం తీసుకుని వెళ్ళింది. వివిధ ఏరియాలో స్మశానవాటికలు ఏర్పాటు చేసి, నగర శివార్ల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. రఘునాథ పాలెం మండలంలో నేషనల్ హైవే రావడం ఫలితాలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అక్కడ ఎన్లైటెన్మెంట్ మార్చాలని కోరారు. రఘునాథ మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, విధి లైట్ లు ఏర్పాటు చేయాలని కోరారు. నగరంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు . భవిష్యత్తులో ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని త్రీ టౌన్ నయా బజార్ కాలేజీ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరుకు స్టీల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని దానికి తగిన నిధులు కేటాయించే విధంగా చొరవ చూపించాలి అని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మరికొన్ని సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు...

## ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

### లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 )అక్షరంన్యూస్)**

ఖమ్మం: ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర చికిత్స పొందిన పేదలను ఆదుకునేందుకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను.. ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ శనివారం పంపిణీ చేశారు. సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలకు సంబంధించి పలువురికి రూ.1.10 లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ గారి సిఫారసుతో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ ఓసీలు వేగంగా మంజూరు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్నాతండా మాజీ సర్పంచ్ బానోత్ పాపా నాయక్, నాయకులు మాజీద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కు జోహార్లు

### అర్పిస్తున్న ప్రజలు .. గిరిబాబు
### కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీలను ఓడించాలని టార్గెట్ గా పెట్టుకున్నాయి..
### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు
### తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పరిపాలన వాళ్ళ దేశవ్యాప్తంగా ఆ పార్టీకి కాలం చెల్లింది.. గిరిబాబు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం కావడంతో మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానా ఎన్నికల్లో ఎన్ని మాటలు చెప్పినా ప్రజలు కాంగ్రెస్ ని పట్టించుకోలేదు అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర పరిపాలన చూసి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కు కాలం చెల్లిందని గిరిబాబు అన్నారు. దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయడం కోసం బీజేపీ, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయని ఆయన విమర్శించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఒక్క సీట్ కూడా గెలవని కాంగ్రెస్ పార్టీ కి ఇంగా దేశంలో మనుగడ కష్టమే అని గిరిబాబు అన్నారు.

## అమెరికాలోని భారతీయ భాదితుల పట్ల ప్రధాని మోదీ శ్రద్ధ తీసుకోవాలి...

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/తల్లాడ 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించిన నిరసన, దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికాలో భారతీయులను అక్రమ వలసదారులుగా పేర్కొంటూ ట్రంప్ ప్రభుత్వం అవమానకర రీతిలో వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు.. వీసాలు లేవన్న కారణంగా అమెరికా నుంచి భారత్ కు తీసుకువచ్చినవారి చేతులకు బేడీలు వేయడం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దురహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు..భారత ప్రజల పట్ల అమెరికా అవమానకరంగా ప్రవర్తిస్తే దేశ ప్రధాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు..కేంద్ర వైఫల్యం కారణంగానే 104 మంది భారతీయులను ట్రంప్ ప్రభుత్వం పంపివేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్, కాపా మహేష్, షేక్ జమాల్, బుజ్జిబాబు, గుండ్ల వెంకటేశ్వర్లు, ఇసినేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఆర్టీసీ బస్టాండ్ వెనక ఉన్న రెండు ప్రధాన గేట్ల మూసివేతను నిరసిస్తూ..

### అఖిలపక్షం ఆధ్వర్యంలో రాజకీయ -పార్టీల నాయకులు ప్రయాణికులు నిరసన..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 8 (అక్షరంన్యూస్)**

వైరా నియోజకవర్గ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వెనక ఉన్న రెండు ప్రధాన గేట్ల మూసివేతను నిరసిస్తూ.. అఖిలపక్షం ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులు ప్రయాణికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు గేట్లు మూసివేతను ఎత్తివేయాలని ఆర్టీసీ బస్సు స్టేషన్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టిన నాటి నుంచి బస్టాండ్కు నాలుగువైపులా రహదారులు ఉన్నాయని అలాంటి రహదారి గేట్లను మూసి వేయడం వలన మదిర రోడ్లో రింగ్ రోడ్డు సెంటర్లో ట్రాఫిక్ రద్ధి పెరిగి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే మోసివేసిన గేట్లను తొలగించాలని కోరారు. నిత్యం వైరా బస్టాండ్ రద్దీతో కూడుకున్నదని దీనివల్ల ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మూసివేసిన గేట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ మెరుగు పడటానికి కృషి చేస్తాను

### టీచర్స్ ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ దయనీయమైన పరిస్థితిలో ఉందని, ఎడ్యుకేషన్ వ్యవస్థ ను మెరుగుపరచడానికి మరియు ఉపాధ్యాయుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మంజిల్లా కార్యాలయం లోజిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన శనివారంజరిగిన విలేకరుల సమావేశం లో సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆచార్యులు పరిస్థితి బతకలేక బడిపంతులు అన్న చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ మంచిగుంటేనే దేశం బాగుపడుతుందన్నారు , దేశానికి ముగ్గురు ముఖ్యమని అన్నం పెట్టే రైతన్న,దేశ సరిహద్దు లలో సైనికుడు, మానవ వనరులు తయారుచేసే ఉపాధ్యాయులు ముఖ్యం అన్నారు . ప్రభుత్వ, ప్రైవేటు టీచర్ల సమస్యలు, వ్యవస్థ తెలిసిన వ్యక్తిగా వారి సమస్యల పరిష్కారానికి చట్టసభల్లో పరిష్కరించేందుకు తాను టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రివర్యులు సంగం రెడ్డి సత్యనారాయణ కుమారుడైన సుందర్ రాజు యాదవ్ సామాజిక సేవా కార్యక్రమాలలో చాలా ముందు ఉంటారని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎనిక వెంకటేశ్వరరావు, దుబా కుల వెంకటేశ్వర్లు చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య పొదిలి సతీష్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ బండార్ ప్రభాకర్ మల్లేష్ సత్తి వెంకన్న లింగరాజుతుప్పటి రవికుమార్, జూపూడి నాగార్జున చంద్రకాని రమణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ గా శ్రీ మహాదేవ స్వామి కళ్యాణ మహోత్సవం

### భక్తులతో కిటకిటలాడిన మహాదేవ స్వామి దేవాలయ%శీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 08:**

మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం శ్రీ మహాదేవ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ అత్యంత వైభవంగా జరిగింది.... ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా, రేణుక దంపతుల నేపథ్యంలో ఏర్పాటు చేసిన స్వామివారి కళ్యాణ మహోత్సవానికి టీటీడీ వేద పండితులు దేవగిరి సంతోష్ శర్మ, దేవగిరి శ్యామ్ శర్మ మరియు పిండి శ్రీనివాస శర్మ వేదమంత్రలతో అంగ రంగా వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మహా శివుడికి ప్రతి ఏటా కల్యాణం నిర్వహించడం జరుగుతుంది, గణపతి పూజ కలశాభిషేకం హెూమము పూర్ణావతి,కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రజలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,దీనితో ఆలయంలో భక్తులతో కటకటలాడింది, ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త బెల్దే లక్ష్మీ నారాయణ( నాగన్న) విజయలక్ష్మి దంపతులు అమ్మ వారికి వెండి కిరటం బహుకరణ చేశారు కార్యక్రమంలో కూరెళ్ల వేదకుమార్, వినయ్ కుమార్ దంపతులు,బచ్చు చిరంజీవి, ఓరుగంటి శంకర్ లింగం, గందె రవీందర్, లింగయ్య, పోకల పోషనాథం,పోకల హరిప్రసాద్, పల్ల వెంకటరమణ, పల్ల కృష్ణమూర్తి, బచ్చు శ్రీనివాస్, బాలరాజు, లక్ష్మయ్య, పడకంటి రవీందర్, లిరిల్, సంతోష్,సతీష్, కరుణాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం వైరారోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలరీని ప్రారంభించారు. వీడియోస్ కాలనీలోని రామాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల ఆరోగ్య మాత చర్చి, ఎస్ఆర్ గార్డెన్స్, ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్, రాం లీలా ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## భారతీయ జనతా పార్టీ ఢిల్లీ గడ్డపై విజయ కేతనం...
### వైరా లో ఘనంగా బిజెపి పార్టీ సంబరాలు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా 8 (అక్షరంన్యూస్)**
బీజేపీ వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఢిల్లీ గడ్డపై విజయ కేతనం ఎగరవేసిన శుభ సందర్భంగా వైరా రింగ్ రోడ్డు సెంటర్ నందు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగినది. బీజేపీ పట్టణ అధ్యక్షులు వెంకటకృష్ణ బిజెపినీ గెలిపెంచుకున్న ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అవినీతి నిర్మూలన పేరుతో పార్టీని స్థాపించి మద్యం, ఇతర అవినీతి కుంభకోణాలలో కోరుకొని పోవటం వలన ఢిల్లీ ప్రజలు వాస్తవాన్ని గ్రహించి 11సంవత్సరాల కాలంలో ఒక్క అవినీతి మరక లేని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ని డబుల్ ఇంజన్ సర్కార్ అయితే ఢిల్లీ ప్రజలకు మేలు జరుగుతుందని భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టారని రానున్న కాలంలో తెలంగాణలో కూడా ప్రజలు డబల్ ఇంజన్ సర్కార్ కు పట్టం కట్టనున్నారని పేర్కొన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో బీజేపీ వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, సీనియర్ బీజేపీ నాయకులు సంపసాల వరదరాజు, కోసూరి గోపాలకృష్ణ, ఓర్సు శ్రీనివాసరావు, వాంకుడోతు శ్రీను నాయక్, చింతనిప్పు రామారావు, పల్లెపు వెంకటేశ్వర్లు, కూరగాయల దిలీప్, పూర్ణకంటి పృథ్వీరాజ్, వల్లెపు అనిల్ కుమార్, నల్లబోలు కోటిరెడ్డి, మేరుగు ముత్తయ్య, రంగు రమేష్, దోసపాటి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి పాత పాల్వంచ దేవాలయాల నుండి చీరె, సారె..
### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**
తెలంగాణా రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తింపబడుతున్న శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 10 వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా పాత పాల్వంచలోని షిర్డీ సాయి బాబా, మైసమ్మతల్లి దేవాలయాల నుండి జగన్నాథపురంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారికి, శివునికి చీరె, సారె సమర్పించారు. శనివారం పాత పాల్వంచలోని 9 దేవాలయాల నుండి పూజారులు పురాణం పవన్ కుమార్ శాస్త్రి, చిలుకూరు దినకర శాస్త్రి ల ఆధ్వర్యంలో చీరె, సారె, పట్టు వస్త్రాలు, సలివిడి పెద్దమ్మతల్లికి సమర్పించారు. పాత పాల్వంచ నుండి అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు జగన్నాథపురంలోని పెద్దమ్మతల్లికి సారె సమర్పణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా దేవాలయాల కమిటీ బాధ్యులు ముత్యాల కోటేశ్వరరావు, వంగ రమేష్, మశానం శరత్, కోసూరి కిరణ్, మల్లేష్, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, బాదార్ల జోషి, మహీపతి రామలింగం, కందుకూరి రాము, చింతా నాగరాజు, నూతక్కి శ్రీనివాసరావు, గంధం నర్సింహారావు, నందా నాయక్, శివ, బానోత్ బాలాజీ, పాశం నర్సింహారావు, లోగాని సత్యం, జనార్దన్ రెడ్డి, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, గంధం వెంగళరావు, గడియకట్ట మహిళా భక్తులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా
### సంఘం అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన..
### కైకొండయి గూడెం యూత్ నాయకులు





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**
ఖమ్మం కైకొండయి గూడెంలో శనివారం సాయంత్రం నాయి బ్రాహ్మణ సేవ సంఘానికి ఖమ్మం నగర అధ్యక్షుడిగా యలమందల జగదీష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగ కైకొండయి గూడెం యూత్ ఆధ్వర్యంలో భారీగా సంబరాలు జరిపిన యువకులు.స్వీట్స్ పంచి,కేక్ కట్ చేసి,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కైకొండయి గూడెం యూత్, ఈ సందర్భంగా కైకొండైగూడెం అంత పండగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ నాకు సహకరించిన నాతోటి నాయి బ్రాహ్మణ సంఘం నాయకులకు కైకొండయి గూడెం యూత్ కి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమం నాయి బ్రాహ్మణ సంఘ నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఉన్న నాయి బ్రాహ్మణులకే కాకుండా మన కై కొండై గూడెం లో ఉన్న వాళ్ళకి కూడ ఏ సమస్య వచ్చిన ముందుండి వాళ్ళకి న్యాయం జరిగేలా చూస్తానని,కై కొండైగూడెం అభివృద్ధి లో ముందు ఉండేలా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కైకొండాయి గూడెం యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# దేశ రాజధానిలో ఎగిరిన కాషాయం జెండా..
## ఫలించిన ప్రధాని మోడీ వ్యూహం..కాషాయానికే పట్టం కట్టిన ఢిల్లీ ఓటర్లు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 8 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలోని శనివారం సాయంత్రం ఢిల్లీలోని అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుని ఢిల్లీలో బిజెపి పార్టీ విజయం పట్ల తల్లాడ మండలం అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు హాజరై మండల నాయకులకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి అధికారంతోనే దేశ ప్రగతి సాధ్యమని బిజెపి పాలిత రాష్ట్రాలలో అభివృద్ధి పథకాలు సంక్షేమ పథకాలు అందరికీ సమానంగా అందుతున్నాయని పార్టీ ప్రాంతాల భేదం లేకుండా సమాన హక్కులు, కుల మతం భేదం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే బిజెపి లక్ష్యం అని తెలియజేశారు. బిజెపి పార్టీ మీద నరేంద్ర మోడీ మీద ఉన్న నమ్మకంతోనే ఢిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారని,ఢిల్లీ ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బిజెపిగా ఎన్నికైన జిల్లా నాగులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయకులకు పార్టీ కార్యకర్తలకు స్వీట్స్ తినిపించి బానిసంచ కాల్చారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, పార్టీ ప్రజల పక్షాన పోరాడే విధానం చూసి సలిగంచి పుల్లారావు బిజెపి పార్టీలో చేరారు. పుల్లారావు కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో తేజవత్ బాలాజీ నాయక్, సంగీతం సాయిచంద్, చోడ నాగేశ్వరరావు, కటిక నరసింహారావు, పులి వెంకటేశ్వర్లు, ఉదయగిరి రామారావు, వేము అశోక్, సలిగంజి పుల్లారావు, బత్తుల బాలకృష్ణ తదితరుల పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థులు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**
రాష్ట్ర స్థాయి డిప్లోమా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భాగంగా స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఫిబ్రవరీ 11 మరియు 12 తారీఖులలో హైదరాబాద్లోని రామంతాపూర్లో జరుగబోయే పోటీలకు తమ కళాశాల జట్టు ఎంపిక కావడం గర్వనీయమని వారు తెలిపారు. గత నెల కొత్తగూడెం రుద్రంపూర్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో 6 జట్లు పాల్గొనగా తమ కళాశాల జట్టు విజేతగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొనబోయే విద్యార్థులు విజయం సాధించి ఖమ్మం జిల్లా కీర్తిని చాటాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొనబోయే జట్టు విద్యార్థులను యాజామాన్యం కలిసి స్ఫూర్తిని నింపి విజయాన్ని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, డిప్లోమా ఎ.ఒ. జహీరుద్దీన్, ఫిజికల్ డైరెక్టర్స్ జగదీష్, శివాజి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన.. వి. సురేష్ కుమార్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ఫిబ్రవరి తల్లాడ 8 (అక్షరంన్యూస్)**
తల్లాడ నూతన తహసీల్దార్ గా వి. సురేష్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది నూతన తహసిల్దార్ కు స్వాగతం పలికారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఇంచార్జ్ తహసిల్దార్ ఎ. వనజ నిజామాబాద్ బదిలీపై వెళ్లడంతో కూసుమంచి మండలం నుండి వి. సురేష్ కుమార్ బదిలీపై వచ్చి తల్లాడ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.

## పంచాయతీరాజ్ స్థానిక సంస్థ ఎన్నికల విధులలో ,ప్రభుత్వ జూనియర్
### కళాశాలలో పనిచేసే అధ్యాపకులు%డ సిబ్బందికి మినహాయింపు ఇవ్వాలి..
### ఎన్నికల కమిషన్ కి..
### తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475.

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 8 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు ,సిబ్బంది కి త్వరలో జరగబోవు తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీల స్థానిక సంస్థ ఎన్నికల విధులలో మినహాయింపు ఇవ్వాలని ఎన్నికల రాష్ట్ర కమిషన్కు వినతి పత్రం పంపినట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475, రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు డాక్టర్ వసుకుల శ్రీనివాస్ ,డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థలు ఎన్నికలు శిక్షణకు సంబంధించి తెలంగాణ స్టేట్ ఎన్నికల కమిషన్ %వా= చీూ 94/ь+ూజుజ-ా=/2025, ఙు% 6/2/2025 అన్ని జిల్లా కలెక్టర్లకు ప్రోసిడింగ్ జారీ చేయడం జరిగిందని ,దీనికి సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే వాళ్ళకి ఈ నెల 10 నుంచి 15 వరకు ట్రైనింగ్ ఉంటుందని తెలపడం జరిగిందని తెలిపారు .అయితే తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ మరియు వార్షిక పరీక్షలకు సంబంధించి షెడ్యూల్ రావడం జరిగిందని, ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల మూడు నుంచి ఈ నెల చివరి వరకు నిర్వహిస్తున్నారని, అదేవిధంగా మార్చి ఐదు నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 425 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలుపుతూ, ఈ విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల ,ఆర్థిక భౌతిక పరిస్థితుల వల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే ఎక్కువ చదవాల్సి ఉంటుందని తెలుపుతూ ,ఈ నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పని చేసే అధ్యాపకులకు ఎన్నికల శిక్షణ మరియు విధులు కేటాయించడం వలన ప్రభుత్వ పథకాలు చదివే విద్యార్థులకు పరీక్షల ప్రిపరేషన్ లో ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు .ఈ విషయాలన్నిటినీ పరిశీలించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు, సిబ్బందికి పంచాయతీరాజ్ స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ మరియు విధులు లో మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ,ఈరోజు తమ సంఘము నుంచి తెలంగాణ స్టేట్ ఎన్నికల కమిషన్కు ఆన్లైన్ ద్వారా వినతిపత్రం పంపించడం జరిగింది అని తెలిపారు .తెలంగాణ స్టేట్ ఎన్నికల కమిషన్ తో పాటు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యదర్శి మరియు డైరెక్టర్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ కూడా ఆన్లైన్లో వినతిపత్రం పంపించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ విషయాలన్నీ పరిశీలించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే అధ్యాపకుల సిబ్బందికి మినహాయింపు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీ పీఠంపై కాషాయ జెండా.....
## గోదావరిఖనిలో స్వీట్లు పంపిణీ చేసిన సంధ్యారాణి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
దేశ రాజధాని ఢిల్లీ రాష్ట్రానికి జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రియతమ నాయకులు దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి మార్గదర్శనంలోని భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లు సాధించి అధికారాన్ని కైవసం చేసుకోవడం పట్ల రామగుండం బీజేపీ శ్రేణులు గోదావరిఖని చౌరస్తా లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ దేశంలో బీజేపీ అప్రహిత విజయాలతో దూసుకుపోతుందని ఢిల్లీలో అవినీతి పాలనకు అంతమోందించి ప్రజలు బీజేపీ కి పట్టం కట్టారని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీరివాల్ లిక్కర్ కుంబకోణం తో పాటు అసమర్థ పాలనతో ప్రజలు విసుగుచేంది సమర్థ బీజేపీ పాలనకు అధికారాన్ని ఇవ్వడం కార్యకర్తలలో ఉత్సాహం నింపింది అని.. ఏకంగా ఆప్ పార్టీ ముఖ్యనాయకులు కేజరివాల్ తో సహా అనేక మంది మంత్రులు ఓటమి చెందడం ఎన్నికలలో ఆప్ పార్టీ పట్ల ప్రజలు ఎంత విసిగి పోయారో అర్థం అవుతుంది అన్నారు... ఒక వైపు ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ రిక్త హస్తలతో (0) ఫలితం రావడం ఆ పార్టీ దుస్థితి అర్థం పడుతుందని... ఒకవైపు దేశ ప్రజలు బీజేపీకి అధికారం అందిస్తుంటే నానాటికి కాంగ్రెస్ పార్టీని తిరస్కరిస్తున్నారని ఎన్నికలఫలితలే నిదర్శనం అని ఇప్పుడు మరియు రాబేయే కాలంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా బీజేపీ కి మాత్రమే వుంది అని దీనికి శ్రీ నరేంద్ర మోడీ లాంటి సమర్థవంతమైన నాయకుల పని తీరే నిదర్శనం అని అన్నారు..ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మేరుగు హన్మంత్ గౌడ్, కోమల మహేష్, గాండ్ల ధర్మపురి, జక్కుల నరహరి, మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య,మిట్టపల్లి సతీష్,కొండపర్తి సంజీవ్,బాణాల స్వామి, సిలివెరీ అంజి,తడగొండ నర్సయ్య,రాకేష్,కుర్ర రాజేందర్,మేరుగు శ్రీనివాస్, అందె రాజకుమార్, చిరంజీవి, పంగ రవి, అపర్ణ, పద్మ, శ్యామ్ పటేల్, పృథ్వీ యాదవ్,వీరేశం,రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ రాంగ్‌రూట్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

**ఇకనుండి రాంగ్ రూట్ లో వెళ్తే శిక్ష తప్పదు -రాంగ్ రూట్ లో వెళ్తున్న 74 మంది వాహనాదారులకు జరిమానా**




**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 08 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలో ప్రధాన రహదారులపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి ఈ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు గాయల పాలు అవుతున్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దానిలో భాగంగా పెద్దపల్లి లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ గారి ఆధ్వర్యంలో రాంగ్ రూట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాంగ్ రూట్ లో వెళ్తున్న 74 మంది వాహనదారుల కు జరిమానాలు విధించడం జరిగిందన్నారు అనంతరం వారికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు దగ్గరే కదా రాంగ్ రూట్ లో వెళ్దాం ఏమీ కాదులే అని అనుకుంటున్నారు అర్జంట్ పని ఉంది రాంగ్ రూట్ లో ప్రయాణం చేయడం వల్ల మీతో పాటు ఎదుటి వాహనదారులకు చాలా ప్రమాదం అని ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు సీఐ అన్నారు గత జనవరి మాసంలో నెల రోజులు అవగాహన అన్ని వర్గాల ప్రజలకు కల్పించినాము మరియు పట్టణం లో ని జంక్షన్ లలో రాంగ్ రూట్ లో వెళ్లరాదని ఫ్లెక్సీ లు కూడా ఏర్పాటు చేసిన ప్రజలలో మార్పు రావటం లేదని రేపటి నుండి ఎవరినైనా రాంగ్ రూట్ ప్రయాణం చేస్తే బారీగా జరిమానాలు విధించడం తో పాటుగా వాహనాలు సిజ్ చేయడం జరుగుతుందని అన్నారు రాంగ్ రూట్ వెళ్లే వారి వలన సరైన మార్గం లో వెళ్లే వారికి ప్రమాదం ఉంది కావున వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు

# రఘునాథపల్లిలో 13.7 కిలోల ఎండు గంజాయి పట్టివేత

## విలువ రూ.13.43 లక్షలు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 08:**

తల్లి కూతురిద్దరు కలిసి అక్రమంగా తరలిస్తున్న రూ.3.43 లక్షల విలువైన 13 కిలోల 730 గ్రాముల గంజాయిని పోలీసులు పట్టుకున్న సంఘటన మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో( పశువుల దవఖాన)వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..ఒరిస్సా రాష్ట్రంకు చెందిన తల్లి కూతురిద్దరికి శంకర్ అనే వ్యక్తి రెండు గంజాయి సంచులను ఇచ్చి సూరత్లో అప్పగిస్తే రూ.10 వేలు ఇస్తానని చెప్పి ఈ నెల 5న ఒరిస్సాలో పూరి-తిరుపతి ఎక్స్ ప్రెస్ రైలు ఎక్కించాడు. తెనాలిలో దిగిన ఇద్దరు సూరత్ కు వెళ్లేందుకు నవజీవన్ రైలు ఎక్కారు. ఒరిస్సా రాష్ట్రం గంజామ్ జిల్లా గంగాపూర్ మండలం మునిగడి కేసరపల్లి గ్రామానికి చెందిన నమిత బిపోయితో పాటు ఆమె కూతురు మీనాకి బిషోం యి ఇద్దరు కలిసి సూరత్ కు ఎండు గంజాయితో ఉన్న రెండు బ్యాగులను శుక్రవారం నవజీవన్ రైలులో తరలిస్తున్న క్రమంలో వరంగల్ రైల్వే స్టేషన్ లో పోలీసులు రైలును తనిఖీలు నిర్వహిస్తుండడాన్ని గమనించిన తల్లి కూతురిద్దరు రైలు దిగి గంజాయి సంచులను వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో దాచిపెట్టారు. శనివారం దాచిన రెండు గంజాయి సంచులను తీసుకొా ని వరంగల్ నుండి సికిందరాబాద్ వెళ్ళే కాకతీయ రైలు ఎక్కారు. ఈ రైలులో కుడా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిసి రఘునాధపల్లి రైల్వే స్టేషన్ లో దిగారు. పక్కా సమాచారం మేరకు ఎస్ఐ డినరేష్ నేతృత్వంలో పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా, రూ.3 లక్షల 43 వేల 250 విలువైన 13 కిలోల 730 గ్రాముల ఎండు గంజాయి తమ వద్ద ఉన్నట్లు ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు నమిత బిషోయి,మీనాకి బిషోయిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

# వివాహ మహోత్సవానికి హాజరైన.. మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్:**

మండలంలోని గంగారం గ్రామానికి చెందిన ఏరుకొండ వంశీకృష్ణ గౌడ్ రుచిత వివాహ మహోత్సవానికి కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట మాజీ ఎంపిటిసి రవి సదానందం, మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి,గంగారం ,ఉషన్నపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు నేదురు రమేష్, ముస్కు మధుకర్, ఈనాడు పత్రిక జర్నలిస్టు వీరగోని రమేష్ వెలుగునిఘా పత్రిక జర్నలిస్టు ముస్కు అశోక్, సీనియర్ కార్యదర్శి నగునూరి వెంకట లక్ష్మణ్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ ముస్కు తిరుపతి, డైరెక్టర్ ముస్కు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేడి అశోక్ గౌడ్, కూస సతీష్, కొనుకటి శ్రీకాంత్, అనుముల రాజు, ముస్కు శ్రీకాంత్, విట్టం సంపత్, ముంజాల శ్రీనివాస్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ మేస్త్రీలకు గుర్తింపు కార్డులు



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 08 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ప్రాంతంలో పనిచేస్తున్న స్థానిక భవణ నిర్మాణ కార్మికులు మేస్త్రీలు భవన నిర్మాణ గుత్తేదారులకు గుర్తింపు కార్డులు అందజేయనున్నట్లు భవన నిర్మాణ రంగ కార్మిక అసోసియేషన్ నాయకులు తెలిపారు ఈ మేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చి పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు భవన నిర్మాణ గుత్తేదారులు పనులు మధ్యలో నిలిపి గృహనిర్మాణ దారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆలాంటి వారికి ఇండ్లు నిర్మించుకునే యజమానులు పనులు ఇవ్వొద్దని కోరారు. స్థానికంగా ఉండే భవన నిర్మాణ రంగ కార్మికులు మెస్త్రీలు గుత్తేదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసి మార్చి 1న సమావేశం నిర్వహిస్తామని తెలిపారు స్థానికంగా ఉండే వారు భవన నిర్మాణ రంగంలోని ఆయా విభాగాల్లో పనిచేసే వారు గుర్తింపు కార్డులు తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈసమావేశంలో సంఘం అధ్యక్షులు సయ్యద్ మస్రత్ తాండ్ర సదానందం పెయింటర్స్ మార్బుల్ ప్లంబర్ ఎలక్ట్రీషియన్ అధ్యక్షులు పీర్ సయీద్ కల్లెపల్లి రవి మాచర్ల రమేష్ నర్సన్న సమద్ మేస్త్రీ సంఘం నాయకులు చల్లా లక్ష్మన్ కొండ సుధాకర్ కురిమిల్ల సతీష్ పల్లెర్ల సదానందం సెంట్రింగ్ నాయకులు క్యాదాసి శ్రీనివాస్ కుక్క మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## చిట్టి మనసుల్లో కలతలొద్దంటే..



కమలకు ఇద్దరు పిల్లలు పుట్టారనే సంతోషం నాలుగేళ్లకే ఆవిరైపోయింది. ఒకరి బొమ్మలు మరొకరితో పంచుకోకపోవడం, ఇద్దరూ ఎదుటివారిపై అసూయతో నిత్యం గొడవపడటం, నువ్వెందుకు వచ్చావ్..అనే స్థాయికి చేరింది వారి ప్రవర్తన. దీన్ని మొగ్గలోనే తుంచాలంటున్నారు నిపుణులు. వారిమధ్య బాల్యం నుంచే ప్రేమానుబంధాల్ని పెంచాలంటున్నారు.మొదటి బిడ్డను తల్లిదండ్రులు అపురూపంగా చూసుకుంటూ అడిగిందల్లా అందించి ప్రేమను పంచుతారు. అమ్మానాన్న ప్రేమ మొత్తం తనదే అనే భావనలో వారు పెరుగుతారు. అకస్మాత్తుగా తనకు, తల్లిదండ్రులకు మధ్య వచ్చిన మరొకరిని ప్రేమించలేరు. అలాకాకుండా రెండోసారి గర్భందాల్చినప్పుడు మొదటి సంతానాన్ని తల్లి మానసికంగా ముందుగానే సిద్ధం చేయాలి. త్వరలో తమ్ముడు లేదా చెల్లి పుడతారనీ, ప్రేమగా చూసుకోవాలనీ చెప్పాలి. తమ కుటుంబంలోకి రాబోతున్న పాపాయిని అందరం ప్రేమించాలనే అవగాహన కలిగించాలి. అయితే అప్పుడే పుట్టిన పాపాయిని తల్లి అపురూపంగా చూసుకోవడం, తనదనుకున్న ఆ ఒడిలో మరొకరుండటం మొదటి బిడ్డ తేలికగా తీసుకోవడం కష్టం. తన మనసునిండా అసూయ, కోపం, బాధ నిండుతాయి. ఒంటరితనానికి గురవుతారు. ఆ సమయంలోనే జాగ్రత్తగా ఆ పసి మనసుని సమన్వయం చేయాలి. బుజ్జాయిని జాగ్రత్తగా చూసుకోవాలనే అవగాహన కలిగించాలి.

**పంచుకోవడం..**

తల్లిదండ్రులు ఇద్దరినీ సమానంగా చూడాలి. అలాకాకుండా చిన్నవాళ్లను దగ్గరకు తీసుకొని పెద్దపిల్లలపై కోపాన్ని ప్రదర్శించకూడదు. ఇలా చేస్తే వారి మనసులో ఎదుటివారిపై ద్వేషం పెరిగే ప్రమాదం ఉంది. తమ బొమ్మలు, వస్తువులు, కథల పుస్తకాలను వారితో పంచుకోవడానికి ఇష్టపడరు. రెండో సంతానం పుట్టడం వల్లే తనకు చెందాల్సినవన్నీ అవతల వారికీ చేరుతున్నాయనే ఆలోచన పెద్దవాళ్లలో మొదలవుతుంది. తల్లిదండ్రులు ఇద్దరినీ దగ్గరకు తీసుకోవడం, సమానంగా బొమ్మలు కొనివ్వడం, ప్రేమగా కథలు చెప్పడం, ఒకరితో మరొకరిని పోల్చకుండా మాట్లాడటం వంటివన్నీ తోబుట్టువుల మధ్య ప్రేమను చిగురించేలా చేస్తాయి.

## కండిషనర్ ఇలా కూడా!



కొన్ని ఉత్పత్తులు గడువు దాటితే ఏం చేయాలో తెలియదు. దీంతో చెత్తబుట్ట పాలు చేస్తాం. అలాంటి వాటిల్లో కండిషనర్ ఒకటి. కానీ దీన్ని ఎన్నో రకాలుగా తిరిగి ఉపయోగించుకోవచ్చని తెలుసా? పొడిబారిన పాదాలు, పగుళ్లా? రాత్రిపూట ఈ కండిషనర్ రాసి మృదువుగా మర్దనా చేయండి. తడి ఆరాక సాక్సులు వేసుకొని పడుకొంటే సరి. ఓ వారం ఇలా చేస్తే పాదాల చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు.. పగుళ్లూ తగ్గుతాయి. దీన్ని చేతివేళ్ల సంరక్షణకీ ఉపయోగించొచ్చు. వేళ్లు అందంగా కనిపించడానికి క్యుటికల్స్, గోళ్లు తొలగిస్తుంటాం కదా! దానికి 5 నిమిషాల ముందు కండిషనర్ పట్టించి, మృదువుగా మర్దనా చేయండి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసి మానిక్యూర్ చేసుకుంటే సరి. పని తేలిక అవుతుంది. బిగుతుగా అయిన గాజులు, ఉంగరాలను తీయడానికి సబ్బు నురగను ఉపయోగిస్తాం కదా! పాత కండిషనర్‌ని వాడినా పని తేలిక అవుతుంది. గట్టిగా మారిన గడియలు, సరిగా పనిచేయని జిప్‌లకి దీన్ని రాయండి. తిరిగి గాడిలో పడతాయి. కళ తప్పిన చెప్పులు, బూట్లను ఈ కండిషనర్‌లో ముంచిన వస్త్రంతో తుడిచి చూడండి. తిరిగి మెరవడమే కాదు.. త్వరగా లెదర్ పాడవదు కూడా. దీంతో స్టవ్, ట్యాపులు, సింకు వంటివీ శుభ్రం చేయొచ్చు. పిల్లల పెయింట్ బ్రష్‌లు ఒక్కోసారి గట్టి పడి పనికిరాకుండా పోతాయి. వాటిని ఈ కండిషనర్ కలిపిన గోరువెచ్చని నీటిలో నానబెట్టి చూడండి. తిరిగి ఎంచక్కా వాడుకోవచ్చు.

## పేను కొరుకు సమస్యకు వెల్లుల్లి



కొంత మంది మహిళల్లో పోషకాహార లోపం, కాలుష్యం కారణంగా జుట్టు పల్చబడుతుంది. కొందరిలో పేను కొరుకు సమస్య ఉంటుంది. వీటికి ఇంట్లో దొరికే పదార్థాలతోనే చెక్ చెప్పొచ్చు అంటున్నారు నిపుణులు...బంగాళదుంప, వెల్లుల్లి... పేను కొరికి, జుట్టు పలుచపడిన చోట బంగాళాదుంప, వెల్లుల్లి రసం మిశ్రమాన్ని దూదితో రుద్దాలి. చివరిగా కాఫీపొడి, నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని రాసి ఆరాక కడిగేయాలి. ఇలా వారానికి నాలుగు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

ఒత్తైన జుట్టు కోసం...ఒక కప్పు ఆలివ్ లేదా కొబ్బరి నూనెలో పది వెల్లుల్లి రెబ్బలు బరకగా దంచి వేయాలి. దీనిని ఐదునిమిషాలు మరిగించి చల్లారిన తర్వాత తలకు పట్టించాలి. రెండు గంటల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారానికోసారి చేస్తే కురులు నల్లగా ఒత్తుగా పెరుగుతాయి. వెల్లుల్లిలో ఉండే బి1, బి2, యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గిస్తాయి.చుండ్రు నివారణకు... రెండు ఉల్లిపాయలు, నాలుగు వెల్లుల్లి రెబ్బలు, ఒక స్పూన్ మెంతులను మిక్సీ పట్టాలి. దాన్ని కప్పు కొబ్బరి నూనెలో వేసి ఐదు నిమిషాలు స్టౌ పై పెట్టి మరిగించాలి. చుండ్రు నివారణకు, పొడవైన కురుల కోసం దీనిని వారానికి రెండుసార్లు రాస్తే సరి.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 8 /అక్షరం న్యూస్ – క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని జైభీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. వార్త దినపత్రిక 29వ వార్షికోత్సవం సంధర్భంగా వార్త ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో జరుగుతున్న వార్త మెగా వీఐపీ క్రికెట్ టోర్నమెంట్ రెండవ రోజు పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమని అన్నారు. గెలిచిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించలని, ఓడిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు క్రీడాకారులను అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రతీ సంవత్సరం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. వార్త ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం విజయవంతం అయిన మాదిరిగానే ఈ సీజన్ కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో గంధం మల్లికార్జున రావు, శివ, మురళి, లింగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంపూర్ లో ఐఎన్టియుసి అత్యవసర సమావేశం... ఎం.డి రజాక్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 8/ అక్షరం న్యూస్ –

రుద్రంపూర్ ప్రాంగణం లో శనివారం జరిగిన ఐఎన్టియుసి అత్యవసర సమావేశం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది, ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ పై టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ఆరోపణలు చేయడంపై కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు రాజి రాజిరెడ్డి ఆరోపణ లను తీవ్రంగా ఖండించారు. జనక్ ప్రసాద్ కార్మిక పక్షపాతి ఉద్యోగుల పిల్లలకు కారుణ్య ఉద్యోగాలలో 35 సం: రాల నుండి 40 సం:రాలు పెంచడంలో వారు ముఖ్యమంత్రితో మాట్లాడి పెంచడం జరిగింది, కార్మికుల పక్షాన ఉండి వారు సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి తో మాట్లాడి అనేక సమస్యలు పరిష్కారం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు, టీబీజీకేఎస్ నాయకులు రాజిరెడ్డి , ఐ ఎన్ టి యుసి, జన ప్రసాద్ ఎదుగుదల, ఓర్వలేక వారిపై నిందారోపణలు వేస్తూ పైచ్చిక ఆనందం పొందుతున్నారు, వీరు గత ఏడు సంవత్సరాలు పదవిలలో ఉండి కారుణ్య ఉద్యోగ నియమాకాలలో ఉద్యోగుల పిల్లల వయసు 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు పెంచే ప్రయత్నం చేయలేక జాప్యం చేసిన సంగతి అందరికి తెలిసిందేనని, నాయకులు జనక్ ప్రసాద్ మీద ఆరోపణలు చేయడం, విమర్శించే స్థాయి టీబీజీకేఎస్ స్వయం ప్రకటిత అధ్యక్షులకు అర్హత లేదని ఈ సందర్భంగ ఐఎన్టియుసి నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపు కుమారస్వామి, ఎం.డి.సత్తార్ పాష,ఈ. మోహన్ రెడ్డి,కే.నటరాజ్, సిహెచ్ సాగర్, బ్రాంచ్ నాయకులు రాజేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐమన్స్, కలవాల శ్రీనివాస్, వెంకటస్వామి, జల్లి కిరణ్, నాయకులు ఎస్డి.యాకుబుద్దీన్, కే.కుమార్, కె. నాగేశ్వరరావు, బి. గోపాల్, బాబుదిన్, చందులాల్, క్రాంతి కుమార్, దాసరి రవీందర్, నరేష్, లెనిన్ బాబు, నాగుల శంకర్, శ్రీకాంత్ శర్మ, రమాకాంత్, చిరంజీవి, కట్ట నరసింహారావు, ఖజా పాష, కోలుగూరు వెంకటస్వామి, డి. సమ్మయ్య, గట్టయ్య శ్రీనివాస్, జాన్సన్, నాగేశ్వరరావు, నరేష్, రాజశేఖర్, మహేశ్వర రావు, నాయకులు కార్యకర్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముత్తారం మండల కేంద్రంలో బీజెపి పార్టీ నాయకుల సంబరాలు....



పెద్దపల్లి జిల్లా/ ముత్తారం/ ఫిబ్రవరి 08( అక్షరం న్యూస్): భారతీయ జనతా పార్టీ ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో ఘనవిజయం సాధించిగా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ముత్తారం మండల అధ్యక్షుడు మారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచ కాల్చి,మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి హరీశ్‌రావు, మాజీ మండలాధ్యక్షుడు మూగ మల్లేష్,హాజరై మాట్లాడుతూ ఢిల్లీ ఎన్నికల్లో విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులైనటువంటి సోనియా రాహుల్ గాంధీ ఓటర్లుగా ఉన్నప్పటికీ ఢిల్లీ ప్రజల ఆదరణ అభిమానాలను, విశ్వాసాన్ని కోల్పోయారు అన్నారు. అలాగే రేవంత్ రెడ్డికి ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డును బహుమానం ఇవ్వడం జరిగిందని ,రానున్న కాలంలో తెలంగాణలో కూడా బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రధాని నరేంద్ర మోడీ, అమీషా , జెపి నడ్డగారి నాయకత్వంలో దేశంలో బిజెపి పార్టీ ఏక ఛత్రాధిపత్యంతో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నదనడానికి ఢిల్లీ గెలుపే ఒక నిదర్శనం అని, ఇలాగే రానున్న ప్రతి ఎన్నికల్లోబిజ్జెపి పార్టీ వరుస విజయాలతో దూసుకెల్లడం ఖాయమని, ఢిల్లీ గెలుపు యొక్క ఉత్సాహాన్ని కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలను కైవసం చేసుకుంటామని,అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లను కైవసం చేసుకుంటారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాసివోజ్జుల మల్లయ్య, దాసరి ప్రశాంత్‌గౌడ్, సృజన్, మొగిలి నరేష్, శివకుమార్, బియ్యని శ్రీనివాస్, ఎర్రం సదానందం, మొగిలి,పిట్టల రాయమల్లు,కొండేటి సందీప్ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఢిల్లీలో బీజేపీ ఘన విజయం..గంగాధరలో హర్షాతిరేకాలు



చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 08 (అక్షరం న్యూస్ )

ఢిల్లీలో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా గంగాధర మండలం గంగాధర చౌరస్తాలో మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బంజారా ప్రశాంత్ మాట్లాడుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై నమ్మకంతో ఢిల్లీ ప్రజలు బీజేపీకి అపూర్వ విజయాన్ని అందించారని,ఢిల్లీ అభివృద్ధి కోసం ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపారు" అని పేర్కొన్నారు.

అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ లిక్కర్ స్కాంలో ఇరుక్కొని పరిపాలనను పూర్తిగా అవినీతిమయం చేసింది. దాంతో, ఢిల్లీ ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని,ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తామని చెప్పినా, ఢిల్లీలో ఒక్క సీటు కూడా గెలవలేకపోయిందని,ఇది కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు క్షీణిస్తుందనడానికి మరో ఉదాహరణ అని ఆయన వ్యాఖ్యానించారు.

రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగరడం ఖాయం. ఢిల్లీలో సాధించిన ఘన విజయాన్ని మాదిరిగానే రాబోయే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో, అలాగే కరీంనగర్ పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని" మండల అధ్యక్షులు ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, సదాల భాస్కర్,శ్రీపతి రాజేంద్రప్రసాద్,రేండ్ల శ్రీనివాస్, ఆళ్ల విజయేందర్ రెడ్డి,

తాళ్ల రాజశేఖర్, ఆకుల మనోహర్ దయ్యాల ప్రణయ్, మల్యాల పోచయ్య, రాజు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రశాంతంగా జరిగిన నవోదయ విద్యాలయం 9, 11 వ తరగతి ప్రవేశ పరీక్షలు



**-9,11 వ తరగతి లో లెటరల్ ఎంట్రీ కొరకు జరిగిన ప్రవేశ పరీక్ష**

చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 08 (అక్షరం న్యూస్ )

చొప్పదండి నవోదయ లో 9వ 11 వ తరగతులలో లెటరల్ ఎంట్రీ కొరకు శనివారం జరిగిన ప్రవేశ పరీక్ష ప్రశాంతముగా జరిగిందని చొప్పదండి నవోదయ ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. ఈయొక్క పరీక్షలో తొమ్మిదవ తరగతి లో లెటరల్ ఎంట్రీ కొరకు 1340 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగ 802 మంది హాజరు అయినారని, 538 మంది పరీక్షకు హాజరు కాలేదని ఈ పరీక్షకు మొత్తం 60 శాతం విద్యార్థులు హాజరు అయినారని, అదే విధంగా 11 వ తరగతి లో లేటరల్ ఎంట్రీ కొరకు 1278 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఈ పరీక్షకు 1021 మంది హాజరు అయినారని, 257 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని మొత్తం 80 శాతం మంది విద్యార్థులు హాజరు అయినరాని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఎల్లారెడ్డిపట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షునిగా: విద్య రవికుమార్





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 8/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డిపట్టణపద్మశాలి సం ఘం నూతన అధ్యక్షునిగా విద్యరవికుమా ర్ నేత ఏకగ్రీవంగాఎన్నికయ్యారుశనివారం పట్టణ కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయసం ఘభవనంలో సంఘ సభ్యుల సమావేశాన్ని ఏర్పాటుచేసినూతనకార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు.ఎల్లారెడ్డి ప్రధానకార్యదర్శిగా పద్మ కాశీరాంనేతకె.వి చందు నేత గుజ్జరి లక్ష్మీ నారాయణనేత పద్మ బాలకిషన్ నేత కోశా ధికారిగాగూడరామకృష్ణ నేతఉపాధ్యక్షులుగా సోమేశ్వర్ నేతతమ్మల శ్యాంసుందర్ నే తమూడ దుర్గయ్య నేతనాగులనర్సింహు లు నేతసహాయ కార్యదర్శిగా తాటిశెట్టిశ్రీని వాస్ నేత బిల్ల శ్రీనివాస్ నేతదేశపతి కృష్ణ మూర్తి నేత కొంక ఆంజనేయులునేతదిడ్డి అంజయ్య నేతన్యాయ సలహాదారులుగా నామ శ్రీకాంత్ నేత ముఖ్య సలహాదారులు గానాగుల యాదగిరి నేత అన్నందయానం దంనేతగుజ్జరి శంకర్ నేతఆడిటర్లు గా గో స్కే బాలకిషన్ నేతసిరిమల్లె రాజునేతడైరె క్టర్లు పద్మ శ్రీనివాస్ నేతసామల వెంకటేశం నేతచిలువరి రాజు నేతసామల మోహన్ నేతకైరం కొండ అంబయ్య నేతచింతవార్ శంకర్ నేత లను ఎన్నుకున్నారు.

## తాళం వేసి వున్న ఇంట్లో 96 వేల నగదు, అపహరణాలు ..



చొప్పదండి /కరీంనగర్,ఫిబ్రవరి 08 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో తాళం వేసి వున్న ఇంట్లో చోర జరిగిందని చొప్పదండి పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చొప్పదండి పట్టణం లోని విజయనగరం కాలనీకి చెందిన సామల తిరుపతి ఈ నెల మూడవ తేదీన,వారి అత్తమ్మ హుస్నాబాద్ లో చనిపోగ ఇంటికి తాళం వేసి హుస్నాబాద్ వెళ్లినారు,తరువాత ఫిబ్రవరి 7 వ తేదీన తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి కాంపౌండ్ వాల్ గేటు వేసిన తాళం అలానే ఉంది, ఇంటి తలుపుల తాళం పగలగొట్టి ఉంది.అనుమానం తో లోపలికి వెళ్లి చూడగా హాలులో, బెడ్‌రూమ్‌లో సామాన్లు చిందర వందరగా పడి ఉండి,బెడ్ రూమ్ లో ఉన్న బిరువాలో గల బంగారు బ్రాస్లేట్, ఉంగరం, రెండు జథల వెండి పట్ట గోలుసులు, కొంత నగదు మొత్తము విలువ 96000 రూపాయలు దొంగలించినట్లు సామల తిరుపతి పిర్యాదు మేరకు చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష కేసు నామోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తేలిపారు. ఎవరైన ఇల్లు వదిలి వేరే ఊరికి వెళ్ళవలసి వస్తే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లగలరని, దీని ద్వారా పోలీసులు ఆ ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు కాకుండా చూడబడునని చొప్పదండి పోలీసులు తెలిపారు.

## బీజేపీ పై ప్రజలకున్న విశ్వాసానికి నిదర్శనం డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం

**బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ**



చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 08 (అక్షరం న్యూస్ )

డిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో బీజేపీపై ప్రజలకున్న విశ్వాసం మరోసారి రుజువైందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి డబుల్ ఇంజన్ నినాదంతో డిల్లీలో బిజెపి 27 సంవత్సరాల కల నెరవేరిందని, అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి, రెండు దశాబ్దాల తర్వాత తొలిసారిగా దేశ రాజధానిలో బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చిందని, కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గేలా చేసిందని అర్థమౌతుందన్నారు. మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీని ఇచ్చారని,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి, సుపరిపాలన చూసి డిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారని ఈ సందర్భంగా డిల్లీ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కావూరి శేషగిరిరావు కి నివాళు లర్పించిన చైర్మన్ మువ్వా విజయ బాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్) ఎన్టీఆర్ జిల్లా: గంపలగూడెంమండలం, గుల్లపూడి గ్రామానికి చెందిన కావూరి శేషగిరిరావు ఇటీవల మృతి చెందారు.శనివారం ఆయన దశదిన కర్మ కార్యక్రమం ఆ గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయబాబు హాజరై శేషగిరిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## బైక్ చెట్టును ఢీకొట్టడంతో యువకుడి మృతి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 8/అక్షరంన్యూస్: ద్విచక్ర వాహనం అదుపు తప్పిచెట్టును ఢీ కొట్టిన ఘటనలో ఓయువ కుడు అక్కడికక్కడే మృతి చెందాడు ఈ సంఘటన శనివారం ఎల్లారెడ్డిమండల కేం ద్రంలోని మీసన్ పల్లి గ్రామశివారులో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే బిక్నూర్ గ్రా మానికి చెందిన చాకలి ఎగొండ (18) ఎల్లా రెడ్డి నుండి స్వగ్రామమైన భిక్నూర్ కు ద్విచ క్ర వాహనంపై వెళ్తున్నాడు మీసన్ పల్లి గ్రా మ శివారులో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్క నే ఉన్నచెట్టును ఢీకొట్టడంతో అక్కడికక్క డే ప్రాణాలు కోల్పోయాడు గమనించిన స్థా నికులు వెంటనే కుటుంబ సభ్యులకు పోలీ సులకు సమాచారాన్ని అందించారు పోలీ సులు ఘటన స్థలానికిచేరుకొని కేసు నమో దుచేసిమృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## బీజేపీ గెలుపు.. తెలంగాణ భవిష్యత్తుకి మలుపు.. బొక్క బాల్ రెడ్డి








రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 08 / అక్షరం న్యూస్ : 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత ఢిల్లీలో బీజేపీ భారీ విజయం చరిత్రాత్మకమని బీజేపీ సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉప్పర్ పల్లి చౌరస్తా తెలంగాణ నాయకుడు బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ.. సూరజ్ నికలేగా కమల్ ఖిలేగా వాజ్ పేయి మాటలు నిజం చేస్తూ కార్యకర్తలు, నాయకుల కృషితో ఢిల్లీలో భారీ విజయం సొంతం చేసుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. ఢిల్లీకి రెండు గ్రహణాలు అయిన కేజ్రీవాల్, కాంగ్రెస్ పార్టీ లు పూర్తిగా విరగడ అయిపోయినట్టే అని, ఇక ఢిల్లీ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటారని చెప్పారు. దేశ రాజధాని నగరాన్ని అపరిశుభ్రంగా, కాలుష్య పట్టణంగా చేసిన ఘనత కాంగ్రెస్, ఆప్ లకు దక్కుతుందని, అందుకే ప్రజలు కాంగ్రెస్ కు కనీసం ఒక్క సీట్ కూడా ఇవ్వలేదని తెలిపారు. తాను ఇంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీ అని తెలిపారు. కానీ అసలు పార్టీ అనే పదమే లేకుండా ప్రజలు రాజకీయంగా కాంగ్రెస్ కు సమాధి కట్టేశారు అని బాల్ రెడ్డి అన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రచారానికి వెళ్లి తెలంగాణలో తమ ప్రభుత్వం కోసం చెప్పారని, ఇప్పుడు ప్రజలు ఇచ్చిన 0 సీట్లతో అయినా తెలంగాణలో తమ ప్రభుత్వం అనేది అసలు లేదని తెలుసుకుని తప్పుకుంటే గౌరవంగా ఉంటుంది అని విమర్శించారు. భవిష్యత్తులో బీజేపీ కార్యకర్తల కృషితో, ప్రధానమంత్రి మోదీ, అమిత్ షా ఆశీస్సులతో తెలంగాణలో కమలం వికసించడం తథ్యం అని బాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సత్యనారాయణ ముదిరాజ్, విట్టల్, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ, సప్న, పవన్, మల్లేష్ చారి, ప్రకాష్, వెంకటేష్, పెంటారెడ్డి, హర్షిత, రాజ్పాల్, జేపీ, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నేటినుంచి స్తంభంపెల్లి శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..



గోధూళి సుముహూర్తాన స్వామి వార్ల కల్యాణం

వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:-వెల్గటూర్ మండలంలోని స్తంభంపెల్లిలో సహజసిద్ధంగా నడి కొండపై వెలసిన స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి కానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం గోధూళి సుముహూర్తాన అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కల్యాణం జరుగనుంది. 9న స్వామి వార్ల కల్యాణం,12న డోలోత్సవం, 13 న రథోత్సవం, 14 న ఎడ్ల బండి పోటీలుజరుగనున్నాయి. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కోసం ఇరువైపులా మెట్లు, క్యూలైన్ల ఏర్పాట్లు పూర్తి చేశారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ తెలిపారు.



## ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయంపై పార్టీ శ్రేణుల సంబరాలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్: ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడంతో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం బిజెపిమండల శాఖ ఆ ధ్వర్యంలో పార్టీ శ్రేణులుసంబరాలుజరుపు కున్నారు27 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత ఢి ల్లీ పీఠం కైవసం చేసుకోవడంపై వారు ఆ నందం వ్యక్తం చేశారు పార్టీ గెలుపుకు సహ కరించిన నాయకులకు కార్యకర్తలకు శుభా కాంక్షలుతెలిపారుఈసందర్భంగా వారు మా ట్లాడుతూఢిల్లీఎన్నికలఫలితాలు రాబోయే ఎన్నికలపై నూతన ఉత్తేజాన్ని పెంపొందిం చడంలో తోడ్పడుతాయని అన్నారు తెలం గాణ రాష్ట్రంలో జరగబోయేఎమ్మెల్సీ ఎన్ని కలతో పాటురాబోయే రోజుల్లోజరిగే స్థాని క సంస్థలఎన్నికల్లో బిజెపివిజయానికి దో హదపడతాయని అన్నారుఈ కార్యక్రమం లో స్టేట్ కౌన్సిల్ మెంబర్ మర్రి బాలకిషన్ మండల అధ్యక్షుడు నర్సింలు ప్రధాన కా ర్యదర్శి నరేష్ పీకే భారతీయ జనతా పార్టీ నాయకులునక్కగంగాధర్ బిజెపి మండల మాజీ అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి బద్దుల రా ములు బీజేవైఎం ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షు డు కుచలకంటి శంకర్ రమేష్ సాయిరెడ్డి సంగారెడ్డి నరసింహారెడ్డి కిష్టయ్య జెపి సా యిలు గజానంద్ కాశి విశ్వనాథ్ తదితరు లు పాల్గొన్నారు

## పాఠశాలకు ఉచిత ఇంటర్నెట్ సదుపాయం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 08 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పేద విద్యార్థులకు డిజిటల్ క్లాసుల నిర్వహణకు తమ వంతు సహకారాన్ని రాము యాదవ్ అందించడం సంతోషంగా ఉందని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవ్ పల్లి డివిజన్ పద్మశాలిపురాంకు చెందిన భవాని కేబుల్ అండ్ ఇంటర్నెట్ యజమాని రాము యాదవ్ విద్యార్థులకు డిజిటల్ క్లాస్ నిర్వహణకు ఉచిత ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ఉపాధ్యాయులు ఆయన సేవాభావాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. రాము యాదవ్ ముందుకు రావడం గొప్ప విషయం అని, ఇలాంటి కార్యక్రమం వల్ల పేద విద్యార్థులు చదువుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. పాఠశాల తరఫున రాము యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవల ద్వారా మేలు కలిగించాలని ఆకాంక్షించారు. మానవసేవే మాధవ సేవ నినాదంతో యువత ముందుకు వస్తే సమాజం మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, కిషోర్ రెడ్డి, రాము యాదవ్, ఉపాధ్యాయులు మహేశ్వర్, లక్ష్మి, మమత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర నీటిపారుదలశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి మండలం: యతలకుంట గ్రామానికి చెందిన తమ్మిన రవికుమార్-శైలజ దంపతుల కుమార్తె అశ్రిత వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది. వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## టిటియు క్యాలెండర్ ఆవిష్కరణ




కామారెడ్డి జిల్లా/కామారెడ్డిఎల్లారెడ్డి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డి ఈ ఓ కార్యాలయంలో శని వారం తెలంగాణ టీచర్స్ యూనియన్ వా ర్షిక క్యాలెండర్ ను టి టి యు జిల్లా అధ్య క్షుడు ముజీబుద్దీన్ ప్రధాన కార్యదర్శి ల ఆ ధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు ల చేతులమీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉ పాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల వి ద్యాభివృద్ధికి పాటుపడాలని సూచించారు అనంతరం టి టియుజిల్లా అధ్యక్షుడు ఎం డిముజిబొద్దీన్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లులు జిపియఫ్ టియస్జి యల్ఐ ఇయల్స్ సరెండర్ బిల్లులు గ్రాడ్యు టీ బకాయిలను చెల్లించాలని కోరారు కుల గణన సర్వే చేసిన ఉపాధ్యాయుల ఎన్యూ మరేషన్ వెంటనే చెల్లించాలని పిఆర్సిని వెంటనే ప్రకటించాలని ఎస్సెస్సి పరీక్షల ఇ న్విజిలేషన్ డ్యూటీలను విల్లింగ్ ఉన్న ఉ పాధ్యాయులకు వేయాలని పాఠశాలల స్కావెంజర్ల గ్రాంట్ విడుదల చేయాలని కో రారు ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షుడు హన్మంత్ ఆర్గనైజేషింగ్ సెక్రటరీ పి శ్రీనివా సులు జిల్లా మహిళ కార్యదర్శి షాహెదాప ర్వీన్ నాహిధా బేగం కార్యవర్గ సభ్యుడు శ్రీ నివాసా చారి జుక్కల్ మండల అధ్యక్షుడు కాంబ్లె సాయిలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా వినతులను సేకరిస్తున్న చైర్మన్ మువ్వా విజయ బాబు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)

ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ఎప్పుడు తోడుగా ఉంటానని చైర్మన్ మువ్వా విజయ బాబు తెలియజేశారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని మువ్వా విజయ బాబు క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామాలలో సమస్యల పరిష్కారం కొరకు అభివృద్ధి పై ఆయనకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మమేకమై సమస్యల గురించి చర్చించారు. త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి వార్డులో మంచినీటి సమస్యను పరిష్కరించాలి తలారి చంద్రశేఖర్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 08 / అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ వార్డులో ప్రజలకు నీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని, శంకుస్థాపన పూర్తయి అందుబాటులోకి రాని రిజర్వాయర్లను ప్రజలకు చేరువచేసి నీటిని అందించాలని ఆ వార్డు మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, రమణారెడ్డిలు అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం అధికారులను కలిసి స్థానికంగా ఎదురవుతున్న మంచినీటి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా రెండు రిజర్వాయర్లు శంకుస్థాపన చేసి ఏళ్లు గడుస్తున్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం లేదన్నారు. ఈ విషయంపై గతంలోనూ ఫిర్యాదులు చేశామని వాటికి స్పందన రావడం లేదన్నారు. ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకొని నీటి సదుపాయాన్ని ప్రజలకు అందించాలని కోరారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో పేద ప్రజలు స్థానికంగా ఉన్నారని, నెలకు రూ.1500 చొప్పున నీటి కోసం ఖర్చు చేయడం కష్టతరంగా మారిందన్నారు. ప్రధానంగా వెంకటేశ్వర నగర్, విద్యానగర్ ఫేస్ 2, శివ సాయి నగర్, డిఎంఆర్, విష్ణు ప్రియ కాలనీ, వాల్మీకి నగర్, దత్తాత్రేయ నగర్, రంగారెడ్డి నగర్, సుబ్రమణ్యం ఫేస్ 4 ఇందిరామ్మ కాలనీ ఇలా పలు కాలనీలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## టైటిల్ కోసం రాజమౌళి కసరత్తు



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్-ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' , 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా ప్రకటించలేదు. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.

## ఇండియా సినిమాలకు దక్కని అవార్డులు

సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. శాంటా మోనికాలోని బార్కర్ హ్యాంగర్‌లో క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక వేదికైంది. వివిధ భాషలకు చెందిన చిత్రాలు వివిధ కేటగిరీల్లో పోటీపడగా వాటిలో కొన్ని సినిమాలు విజేతలుగా నిలిచి అవార్డులు సొంతం చేసుకున్నాయి ఈ అవార్డుల్లో సమంత, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రలో రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన 'సిటడెల్ : హనీ బన్నీ' వెబ్ సిరీస్ పోటీపడింది. ఉత్తమ విదేశీ భాష సిరీస్‌ల జాబితాలో నామినేట్ అయిన 'సిటడెల్' అవార్డును గెలుచుకోలేకపోయింది. దీనిపై 'స్క్విడ్ గేమ్2' ఉత్తమ విదేశీ భాషా సిరీస్‌గా అవార్డును సొంతం చేసుకుంది. దీంతో స్క్విడ్ గేమ్ బృందానికి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' కూడా ఉత్తమ విదేశీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో పోటీపడింది. ఈ చిత్రం కూడా నిరాశ మిగిల్చింది. దీంతో మన దేశం నుంచి ఈ పోటీల్లో నిలిచిన రెండూ అవార్డులు గెలుచుకోలేకపోయాయి.

క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల విజేతలు
ఉత్తమ విదేశీ భాషా సిరీస్ : స్క్విడ్ గేమ్ 2 (నెట్‌ఫ్లిక్స్)
ఉత్తమ చిత్రం : అనోరా
ఉత్తమ సహాయ నటుడు : కీరన్ కుల్కిన్
ఉత్తమ సహాయనటి : జోయ్ సల్దానా
ఉత్తమ నటుడు: డెమి మూర్
ఉత్తమ నటి : కియేరన్ కుల్కిన్

## సచిన్ రికార్డ్‌పై రోహిత్ గురి



టీమ్ఇండియా కెప్టెన్ మరో అరుదైన రికార్డ్ ?కు చేరువయ్యాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్?తో వన్డే సిరీస్?లో ఆడుతున్న రోహిత్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ రికార్డ్? బ్రేక్ చేసే అవకాశం ఉంది. అతడు మరో 50 పరుగులు చేస్తే, అంతర్జాతీయ క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారత ఓపెనర్??గా నిలుస్తాడు. ఇప్పటివరకు రోహిత్ శర్మ 342 మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 45.22 సగటుతో 15,285 పరుగులు చేశాడు. కాగా, ఈ లిస్ట్?లో వీరేంద్ర సెహ్వాగ్ (16,119 పరుగులు) టాప్?లో ఉన్నాడు. సచిన్ (15,335 రన్స్) రెండో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్?తో మిగిలిన రెండు వన్డేల్లో రోహిత్ 50 రన్స్? చేస్తే సచిన్?ను అధిగమిస్తాడు. ఓవరాల్?గా ఈ జాబితాలో శ్రీలంక మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య (19,298 పరుగులు) అగ్రస్థానంలో ఉన్నాడు.

## విజయ్‌దేవరకొండ, రష్మిక బ్రేకప్



గత కొన్నేళ్లుగా హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మికల మధ్య ఎఫైర్ నడుస్తుందనే రూమార్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు తమ మధ్య ఎలాంటి బంధం లేదని విజయ్ దేవరకొండ , రష్మిక క్లారిటీ ఇస్తునే ఉన్నారు. అయినప్పటికీ వీరిపై ఇలాంటి వార్తలు వస్తునే ఉన్నాయి. ఆ మధ్య విజయ్ దేవరకొండ , రష్మిక ఇద్దరూ వేర్వేరుగా ఒకే ఇంట్లో ఉంటున్న ఫొటోలను తమ సోషల్ మీడియాల్లో పోస్టు చేశారు. విజయ్ దేవరకొండ ఒక ఫోటో దిగిన బ్యాక్‌గ్రౌండ్‌లోనే .. రష్మిక కూడా ఫొటో దిగింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న పిట్టగోడ రెండూ సేమ్ టు సేమ్. దీంతో వీరిద్దరు ఒకే ఇంట్లో ఉంటున్నట్టు నిర్ధారించుకున్నారు. రష్మిక తన అసిస్టెంట్ వివాహం కోసం హైదరాబాద్‌కు రావడం జరిగింది. అసిస్టెంట్ పెళ్లికి హజరైన తర రష్మిక,విజయ్ దేవరకొండ ఇంటికి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో రష్మిక తీసుకున్న ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో అందరు ఒక్కసారి షాక్‌కు గురైయ్యారు.విజయ్ ఇంట్లోనే రష్మిక ఉందని నెటిజన్లు కన్ఫర్మ్ చేసేశారు. రష్మిక, విజయ్ ఓ రెస్టారెంట్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించారు. దీంతో మరోసారి వీరిద్దరి రిలేషన్‌షిప్ గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయనే చర్చ ఇండస్ట్రీలో సాగుతోంది. దీనికి కారణం కూడా లేకపోలేదు. రష్మిక ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌లో నేను దయను దానితో వచ్చే ప్రతిదాన్ని ఎంచుకుంటాను. మనమందరం ఒకరికొకరు తోడుగా ఉందాం అంటూ చెప్పుకొచ్చింది. రష్మిక కాలుకు ఇటీవల గాయం అయింది. ఇటువంటి సమయంలో విజయ్ దేవరకొండ ఆమె పక్కన లేకపోవడంతోనే రష్మిక ఇలాంటి పోస్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



## ర్యాంప్ వాక్‌తో అదరగొట్టిన రోజా కుమార్తె

చిత్ర పరిశ్రమలోకి సీనియర్ నటీనటుల వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణమే. అయితే వారిలో చాలా తక్కువమంది మాత్రమే వేరే రంగాల్లో కూడా అడుగుపెడతారు. ఆ విధంగా అక్కడ కూడా తమ టాలెంట్ నిరూపించుకోవాలని చూస్తుంటారు. ఎక్కువగా హీరోల కుమారులు, కుమార్తెలే ఎక్కువగా లైమ్ లైట్ లోకి వస్తుంటారు. ఇటీవల కాలంలో సీనియర్ హీరోయిన్ల కుమార్తెలు సైతం బాగానే పాపులర్ అవుతున్నారు. సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా కుమార్తె.. అన్షు కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అయితే తాజాగా ఈ అమ్మడు మొదటిసారి ర్యాంప్ వాక్ చేస్తున్న ఫోటోలు కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే రచయితగా తన ప్రతిభను చాటుకున్న ఆమె ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ తళుక్కుమంది. నైజీరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఎంట్రపెన్యూర్షిప్ ఫెస్టివల్'లో సందడి చేసింది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ కు మరో హీరోయిన్ దొరికేసినట్టే అంటూ యూత్ అంతా క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# పీఆర్‌గేమ్‌లోకి నేను ఆలస్యంగా వచ్చా : చైతన్య



'తండేల్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగచైతన్య ఆసక్తికర విషయాలు చెప్పారు. చిత్ర పరిశ్రమలో పీఆర్ యాక్టివిటీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో తమ సినిమాని ప్రమోట్ చేసుకోవడానికి ప్రతిఒక్కరూ పీఆర్‌లను నియమించుకుంటున్నారని అన్నారు. సోషల్ మీడియా వేదికగా మనం చేసే ప్రమోషన్స్ వల్లనే సినిమా ఆడియన్స్‌లోకి వెళుందని అన్నారు. "పీఆర్ గేమ్‌లోకి నేను చాలా ఆలస్యంగా వచ్చాను. సోషల్ మీడియా కూడా అరుదుగా వాడుతుంటా. సినిమా కోసం వర్క్ చేశామా.. ఇంటికి వెళ్లామా.. మన జీవితం మనం చూసుకున్నామా అన్నట్లు ఉంటా. అంతేకానీ నాకు ఈ రాజకీయాలు తెలియవు. నువ్వు ఉన్న రంగంలో రాణించడం కోసం కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. అప్పుడు తప్పదు. గత రెండేళ్లలో పీఆర్ అనేది ఎక్కువైంది. ప్రతి నెలా సుమారు రూ.మూడు లక్షలు ఖర్చు పెట్టకపోతే నువ్వు సరైన దారిలో ఉన్నట్లు కాదు. ఏదైనా సినిమా రిలీజ్ అవుతుందంటే తప్పకుండా పీఆర్ కోసం ఖర్చు పెట్టాలి. సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకునేలా చేయాలి. అందులో తప్పు లేదు. కానీ కొంతమంది కావాలని అనవసర ప్రచారాలు చేస్తారు. పక్కనోడిని తొక్కేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అది నాకు ఏ మాత్రం అర్థం కాదు. అలా చేయడం కూడా తప్పు. పక్కనోళ్లను ఇబ్బందిపెట్టే బదులు.. ఆ సమయాన్ని మన ఎదుగుదల కోసం ఉపయోగించుకోవ డం.. ఆ డబ్బుతో ప్రశాంతంగా ఇష్టమైన విహార యాత్రలకు వెళ్లడం చేయొచ్చు కదా" అని నాగచైతన్య అన్నారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' సినిమాలో సాయిపల్లవి కథానాయికగా నటించారు. శుక్రవారం ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. నాగచైతన్య, సాయి పల్లవి నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.

## తండేల్ రికార్డుల మోత

అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ.ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటింది. 'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా 'తండేల్' రికార్డ్ క్రియేట్ చేసింది.అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు.దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# క్రీడోదయం

## రెండో వన్డేలో అయ్యర్‌ను తప్పించ వద్దు

**తొలి వన్డేలో కీలక పాత్ర పోషించాడు**

**భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్**




టీమ్ఇండియా బ్యాటర్? విరాట్ కోహ్లీ గైర్హాజరీ వల్ల ఇంగ్లాండ్?తో తొలి వన్డేలో జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ అదరగొట్టాడు. విరాట్? స్థానంలో చోటు దక్కించుకున్న అయ్యర్ అర్ధశతకంతో అదరగొట్టాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు రాణించి విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే రెండో వన్డేలో విరాట్ తిరిగి వస్తే అయ్యర్?కు జట్టులో చోటు ఉండదని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్ స్పందించాడు. రెండో వన్డేలో అయ్యర్?ను జట్టులోంచి తప్పించాలని ఆలోచించడం సరైంది కాదని అన్నాడు. ఎవరూ ఊహించనిది అతడు సాధించాడని అన్నాడు. తొలి వన్డేలో రాణించి, సిరీస్?లో భారత్?ను ఆధిక్యంలో నిలపడంలో కీలక పాత్ర పోషించాడని అన్నాడు. ఈ మేరకు జట్టు మేనేజ్?మెంట్?పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'శ్రేయస్ అయ్యర్ తానేంటో నిరూపించుకున్న ఆటగాడు. అతడిని జట్టులో నుంచి పక్కన పెట్టాలని ఆలోచిస్తున్నారన్న విషయం నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గతేడాది జరిగిన వరల్డ్ కప్‌లో చాలా పరుగులు చేశాడు. ఓ ఆటగాడు భారీగా పరుగులు చేస్తే అవకాశాలు వస్తాయని అనుకుంటాం. అతడు తన నుంచి బెస్ట్ ఇచ్చాడు. అందుకే దేవుడు మళ్లీ శ్రేయస్?కు అవకాశం ఇచ్చాడు. మేనేజ్ మెంట్ జట్టులో చోటివ్వకపోయినా అతడికి ఆడే అవకాశాన్ని దేవుడు ఇచ్చాడు. అందుకే 50 పరుగులకు పైగా చేసి మ్యాచ్ స్వరూపానే మార్చేశాడు. అలా ఎవరూ ఊహించనిది అతడు చేశాడు' అని భజ్జీ వ్యాఖ్యానించాడు. రిషబ్ పంత్ చాలా మంచి ఆటగాడని కొనియాడాడు హర్భజన్ సింగ్. అయితే అవకాశాల కోసం పంత్ కొన్నాళ్లు వేచి ఉండాల్సిందేనని అన్నాడు. 'ప్రస్తుతం టీమ్ఇండియా మేనేజ్?మెంట్ ఆలోచిస్తున్న విధానం ప్రకారం వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కోటాలో కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేసేందుకు ఇష్టపడుతున్నట్లు కనిపిస్తోంది. కాబట్టి రిషబ్ పంత్ అవకాశం కోసం వేచి ఉండాలి. కేఎల్ రాహుల్ బాగా రాణిస్తాడని ఆశిస్తున్నాను. పంత్?కు కూడా త్వరలో అవకాశాలు వస్తాయి. అప్పటివరకు వేచి ఉండాలి. ధ్రువ్ జురెల్, సంజూ శాంసన్ కూడా లైన్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఎంపికైన జట్టు బాగా రాణిస్తుందని అనుకుంటున్నాను' అని భజ్జీ తెలిపాడు.

## ముంబై ఓపెన్ సెమీస్ చేరిన మాయ

**క్వార్టర్ ఫైనల్లో మీ యమగూచిపై విజయం**

భారత టెన్నిస్ లో 15 ఏళ్ల టీనేజర్ యాయ రాజేశ్వరన్ ప్రకంపనలు సృష్టిస్తోంది. 15 ఏళ్ల వయసులో తొలి డబ్ల్యూటీఏ పాయింట్ సాధించిన్న పిన్న వయస్కురాలిగా నిలిచింది. ముంబై ఓపెన్ సెమీస్ కు చేరుకోవడం ద్వారా తను ఈ ఘనత సాధించింది. గతంలో హైదరాబాదీ సానియా మీర్జా టెన్నిస్ లో భారత్ తరపున ఎన్ని ప్రకంపనను రేపిందో తెలిసిన సంగతే. తాజాగా మాయలో అలాంటి పొటెన్షియల్ ఉందని నిపుణుల వాదాన తాజగా జరిగి ముంబై ఓపెన్ లో సెమీస్ చేరి సత్తా చాటింది. క్వార్టర్ ఫైనల్లో మయా 6–3, 3–6, 6–0తో ప్రపంచ నె. 285, జపాన్ కు చెందిన మీ యమగూచిని ఓడించింది. మూడు సెట్ల పాటు జరిగిన ఈ మ్యాచ్ లో మయా కీలకదశలో సత్తా చాటింది. తొలి సెట్ లో సర్వీస్ బ్రేక్ చేసి సునాయాసంగా గెలుచుకున్న మాయ, రెండో సెట్లో మాత్రం తడబడి ప్రత్యర్థికి సెట్ సమర్పించుకుంది. ఇక నిర్ణయాత్మక మూడో సెట్లో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా రెండు బ్రేక్ పాయింట్లు సాధఇంచి సత్తా చాటింది. పదునైన షాట్లు, నెట్ దగ్గరికి వచ్చి పాయింట్లు సాధించి తను విజయం సాధించింది. ఈ టోర్నీలో వైల్డ్ కార్డు ఎంట్రీగా బరిలోకి దిగిన మయా.. పలు సంచనల ప్రదర్శనలు నమోదు చేసింది. తొలి రౌండ్ లోనే ప్రపంచ 225, బెలారస్ కు చెందిన ఇరీనా షిమనోవిచ్ ను 6–4, 6–1తో వరుస సెట్లలో సునాయసంగా ఓడించి సంచలనం రేకెత్తించింది. ప్రి క్వార్టర్స్ లో ఎంతో మెరుగైన ప్రపంచ నెంబర్ 264, ఇటలీకి చెందిని నికోల్ ఫొస్సాను కంగుతినిపించింది. ఆద్యంతం ఉత్కంఠగా జరిగిన ఈ మ్యాచ్ లో తొలి సెట్ ను గెలుచుకుని సత్తా చాటిన మాయ, అనుభవ రాహిత్యంతో రెండో సెట్ లను ప్రత్యర్థికి అప్పగించింది. ఇక కీలకమైన మూడో సెట్ లో ప్రత్యర్థి సర్వీస్ ను మూడుసార్లు బ్రేక్ చేసి, ఒక్క పాయింట్ ఇవ్వకుండానే మూడో సెట్ తో పాటు మ్యాచ్ ను తన సొంతం చేసుకుంది. దీంతో పిన్న వయస్సులోనే ఈ టోర్నీ సెమీస్ కు చేరుకుంది. ఇక అంతకుముందు జరిగిన మ్యాచ్ లో మయా 7–6, 1–6, 6–4తో అమెరికాకు చెందిన జెస్సిక ఫైల్లా ను ఓడించింది. తను గెలిచిన గత మూడు మ్యాచ్ ల్లోనూ మూడు సెట్లపాటు పోరాడి ప్రత్యర్థులను ఓడించడం విశేషం. తమిళనాడులోని కొయంబత్తూర్ లో 2009, జూన్ 12న జన్మించిన మాయ..

## నాగపూర్ వన్డేకు ఇంగ్లాండ్ తుది జట్టు ప్రకటన

### జట్టులో చేరనున్న వెటరన్ స్టార్ జో రూట్




టీ20ల మాదిరిగానే మ్యాచ్ కు ఒకరోజు ముందే తుది జట్టును ప్రకటించే ఆనవాయితీని ఇంగ్లాండ్ జట్టు వన్డేలోనూ పాటించింది. శుక్రవారం నుంచి భారత్ తో నాగపూర్ లో జరిగే తొలి వన్డేకు 24 గంటల ముందే తుది జట్టును ప్రకటించింది. జట్టులో టీ20 సిరీస్ లో ఆడిన ప్లేయర్లే ఉండగా, వెటరన్ స్టార్ జో రూట్ చేరిక మాత్రమే కొత్తగా ఉంది. సౌతాఫ్రికాలో జరుగుతున్న ఎస్ఏటీ20 లీగ్ లో పార్ల్ రాయల్స్ తరపున పాల్గొని నేరుగా అక్కడి నుంచి ఇండియాకు రూట్ చేరుకున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత తొలిసారి ఇంగ్లాండ్ తరపున రూట్ బరిలోకి దిగనున్నాడు. 5 టీ20ల సిరీస్ లో ఇంగ్లాండ్ 4–1తో ఓడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఆ విషయాన్ని మనసులో నుంచి తీసేసి, వన్డేల్లోనూ అగ్రెసివ్ గా ఆడుతామని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ పేర్కొన్నాడు. భారత కుర్రాళ్ల దాటికి ఇంగ్లాండ్ కేవలం ఒక్క మ్యాచ్ లోనే విజయం సాధించింది. ఇంగ్లాండ్ టెస్టు జట్టు హెడ్ కోచ్ గా బాధ్యతలు చేపట్టి, బజ్ బాల్ ఆటతో ప్రకంపనలు రేపిన న్యూజిలాండ్ బ్రెండన్ మెకల్లమ్ కు ఇంగ్లాండ్ జట్టు వైట్ బాల్ హెడ్ కోచ్ గా తొలి సిరీస్ లోనే చుక్కెదురైంది. భారత్ తో జరిగిన సిరీస్ ను ఓడిపోవడం సెట్ బ్యాకే. సాధ్యమైనంత త్వరగా దీన్ని మర్చిపోయి వన్డే సిరీస్ లో సత్తా చాటాలని భావిస్తున్నాడు. ఇక అనుభవజ్ఞుడైన జో రూట్ తిరిగి రావడం ఇంగ్లాండ్ కు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లు అయింది. ఇక వన్డేల్లోనూ దూకుడుగా ఆడి, ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడుతామని పేర్కొన్నాడు. వన్డేల్లో ప్రత్యర్థులు భారీ భాగస్వామ్యాలు నెలకొల్పకుండు, వరుస విరామాల్లో వికెట్లు తీయడానికి వ్యూహాలు రచించామని, వాటిని అమల్లో పెట్టాల్సి ఉందని పేర్కొన్నాడు. భారత్ తో జరిగిన టీ20 సిరీస్ మాదిరిగానే వన్డే సిరీస్ లో ఇంగ్లాండ్ కూర్పు ఉండబోతోంది. మూడో నెంబర్లో జో రూట్ ఆడటం, బట్లర్ స్థానం మార్పు మాత్రమే కీలకాంశాలుగా ఉన్నాయి. ఓపెనర్లుగా బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ బరిలోకి దిగుతారు. వన్ డౌన్ లో జో రూల్, మిడిలార్డర్లో వరుసగా హారీ బ్రూక్, జోస్ బట్లర్ ఆడతారు. ఆల్ రౌండర్ల కోటాలో లియామ్ లివింగ్ స్టన్, జాకబ్ బెతెల్ బరిలోకి దిగుతారు. పేసర్లుగా బ్రైడెన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, సాఖిబ్ మహ్మూద్ ఆడతారు. జట్టులో ఏకైక స్పిన్నర్ గా ఆదిల్ రషీద్ బరిలోకి దిగుతాడు. ఈనెల 6న నాగపూర్ , 9న కటక్, 12న అహ్మదాబాద్ లో వరుసగా మూడు వన్డేలు జరుగనున్నాయి. ఈ సిరీస్ కు భారత్ తరపున రోహిత్ శర్మ నాయకత్వం వహించనున్నాడు. విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్ లాంటి చాలామంది ఆటగాళ్లు వన్డే జట్టుతో చేరారు. టీ20 జట్టుతో పోలిస్తే వన్డే జట్టులో దాదాపు 6,7 మంది ప్లేయర్లు కొత్తగా బరిలోకి దిగుతారు.

## ఒత్తిడితోనే రోహిత్ విఫలమవుతున్నాడు

### రోహిత్ ఫామ్ పై సంజయ్ మంజ్రేకర్ ఆందోళన



భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ పరంగా బ్యాడ్ ఫేజ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ద్వితియార్థం నుంచి తను సరిగ్గా రాణించిందే లేదు. బంగ్లాదేశ్ తో టెస్టు సిరీస్ నుంచి మొదలు పెడితే, న్యూజిలాండ్ సిరీస్, ఆస్ట్రేలియా టూర్ లో మూడు టెస్టుల్లో తను ఘోరంగా విఫలమయ్యాడు. ఒకనొక దశలో కెప్టెన్ అయినా కూడా అతడిని పక్కన పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక ఈనెల నుంచి మొదలైన ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ లో సత్తా చాటుతాడనుకుంటే రెండు పరుగులకే తొలి మ్యాచ్ లో ఔటై విమర్శల పాలు అయ్యాడు. తాజాగా రోహిత్ ఫామ్ పై మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆందోళన వ్యక్తం చేశాడు. రోహిత్ ఫామ్ ఇలాగే సాగితే కష్టమేనని తేల్చి చెప్పాడు. మిగతా ఫార్మాట్లతో పోలిస్తే వన్డే ఫార్మాట్లో క్రికెటర్లు తమ ఫామ్ ను దొరకబుచ్చుకోవచ్చనేది విశ్లేషకుల వాదన. కావలినంత టైమ్ ఉండటంతో పాటు ఫీల్డింగ్ రిస్ట్రిక్షన్ల మూలంగా కూడా బ్యాటర్లు చెలరేగడానికి అవకాశముంటుంది. ఇక రోహిత్ ఫామ్ పై మంజ్రేకర్ మాట్లాడుతూ.. అతను ఎదుర్కొంటున్న పరిస్థితి ప్రతి క్రికెటర్ ఒకనొక దశలో ఫేస్ చేయాల్సిందేనని పేర్కొన్నాడు. తాను కూడా గతంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నానని పేర్కొన్నాడు. హిట్ మ్యాన్ ప్రస్తుతం ఒత్తిడిలో ఉండటం వల్లనే అలా ఔట్ అవుతున్నాడని వ్యాఖ్యానించాడు. అయితే సాధ్యమైనంత త్వరగా రోహిత్ గాడిలో పడాలని సూచించాడు. టాప్ త్రీలో, అది కూడా ఓపెనర్ గా ఆడుతున్నప్పుడు బాగా రాణించాలన్న ఒత్తిడి ఉంటుందని, దాన్ని ఎలా అధిగమించాలో రోహిత్ కు తెలుసని వ్యాఖ్యానించాడు. మరోవైపు ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ గాడిన పడకపోతే తన కెరీర్ కే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించాడు. రోకో ద్వయంగా పేరుగాంచిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ఫామ్ పై గత కొంతకాలంగా విమర్శలు చెలరేగుతున్నాయి. బ్యాట్ తో సత్తా చాటకుండా, జట్టుకు భారంగా మారరని, రిటైర్మెంట్ పై త్వరగా ఏదో ఒకటి తేల్చాలని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వీళ్ల కారణంగా యంగ్ ప్లేయర్లకు అవకాశాలు రాకుండా పోతున్నాయని పేర్కొన్నారు. ఏదేమైనా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లాండ్ వన్డే సిరీస్ సువర్ణావకాశంగా లభించింది. అయితే తొలి వన్డే ఇద్దరికి ఉపయోగపడలేదు. ఈ మ్యాచ్ లో మోకాల్లో స్వెల్లింగ్ కారణంగా కోహ్లీ దూరమైతే, కేవలం రెండు పరుగులు మాత్రమే చేసిన రోహిత్ విఫలమయ్యాడు. తను ఫామ్ లో ఉన్నప్పుడు అలవోకగా షాట్లు ఆడే బంతులకే తను ఔటవుతున్నాడు. సాధ్యమైనంత త్వరగా ఈ బలహీతను రోహిత్ అధిగమించాల్సి ఉంటుంది. వన్డే సిరీస్ లోనే రోకో ద్వయం ఫామ్ లోకి వస్తే, రాబోయే మెగాటోర్నీలో భారత్ మరింత శక్తివంతంగా మారతుంది. ఇక వన్డే సిరీస్ లో రెండో మ్యాచ్ ఆదివారం అంటే ఈనెల 9న కటక్ లో జరుగుతుంది. మెగాటోర్నీ ఈనెల 19 నుంచి పాక్ లో స్టార్ట్ అవుతుండగా, 20 నుంచి భారత్ మ్యాచ్ లు దుబాయ్ లో జరుగుతాయి.

## బుమ్రా గాయంపై ఉత్కంఠ

భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయానికి సంబంధించి అప్డేట్ మరి కొన్ని గంటల్లో తెలిసే అవకాశముంది. ఇప్పటికే చికిత్స కోసం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి చేరుకున్న బుమ్రాకు శుక్రవారం స్కాన్లు జరిగాయి. రిపోర్టులు మొత్తం ఒక్కరోజులో రెడీ అవుతాయని తెలుస్తోంది. ఈ రిపోర్టుల పరిశీలన అనంతరం బుమ్రా గాయంపై బీసీసీఐ మెడికల్ టీమ్ ఒక అవగాహనకు వచ్చే అవకాశముందని తెలుస్తోంది. ఆ తర్వాతే ఈ విషయంపై టీమ్ మేనేజ్మెంట్ కు దిశానిర్దేశం చేసే చాన్స్ ఉంది. మరోవైపు ఈ రిపోర్టులను న్యూజిలాండ్ కు చెందిన ఫేమస్ డాక్టర్ షౌటన్ కు పంపుతారు. గతంలో కూడా బుమ్రాకు చికిత్స అందించాడు. సిడ్నీలో బుమ్రా గాయపడినటప్పటి నుంచి తనను పర్యవేక్షిస్తున్నాడు. చికిత్స కోసం ఈనెల 2న ఎన్సీఏకు బుమ్రా వచ్చాడు. అప్పటి నుంచి నిపుణుల పర్యవేక్షణలో చికిత్స జరుగుతోంది. ఇక రిపోర్టుల అనంతరం తాజా స్థితిగతులపై బుమ్రాకు బ్రీఫ్ ఇవ్వనున్నారు. అందుకోసం మరొక్క రోజు తను ఎన్సీఏలోనే ఉండనున్నాడు. మరోవైపు ప్రతిష్టాత్మకు చాంపియన్స్ ట్రోఫీ కోసం తుదిజట్టును ప్రకటించేందుకు గడువు ముంచుకొస్తోంది. ఈనెల 11 లోపల తుది స్క్వాడ్ ను ప్రకటించాల్సి ఉంది. ఆలోగా బుమ్రా గాయంపై స్పష్టత రావాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఇంగ్లాండ్ తో మూడు వన్డేల సిరీస్ కు ఎంపికైన బుమ్రా.ను. గాయం కారణంగా పక్కన పెట్టారు. అతని స్థానంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఎంపిక చేసినా, అతడిని తొలి వన్డేలో ఆడించలేదు. అయితే పేసర్ హర్షిత్ రాణాను ఆడించగా, తను మూడు వికెట్లతో సత్తా చాటాడు. ఒకవేళ మెగాటోర్నీకి బుమ్రా అందుబాటులో లేకపోతే ఇద్దరిలో ఎవరిని ఎంపిక చేయాలో అని టీమ్ మేనేజ్మెంట్ ఇబ్బందులు పడక తప్పదు. ఈనెల తొలి వారంలో ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన ఐదో టెస్టులో సందర్భంగా బుమ్రా వెన్నుగాయానికి గురయ్యాడు. మ్యాచ్ మధ్యలో వెన్ను నొప్పికి గురి కావడంతో తను ఆస్పత్రికి వెళ్లి స్కాన్లు కూడా తీసుకొచ్చాడు. అప్పట్లో తను ఐదు వారాలు విశ్రాంతి తీసుకుంటుంటే సరిపోతుందని అన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609